

కృష్ణాష్టమి పి.గన్నవరం శ్రీపట్టాభిరామస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో కొలువైన రాధాకృష్ణులు.. (కింద) అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉట్టి కొడుతున్న దృశ్యం (వార్తలు లోపలి పేజీల్లో)

సర్దార్ గౌతు లచ్చన్నకు నివాళి



గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టరేట్ ఏవో

అమలాపురం, ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్నకు అమలాపురంలోని కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఏవో కె.కాశీవిశ్వేశ్వర రావు.. గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. బడుగు, బలహీనవర్గాల పెన్నిధి, రైతు బాంధవుడు, కార్మిక శ్రేయోభిలాషి అయిన లచ్చన్న చేసిన సేవలను పలువురు కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ఆయన కార్యక్రమాలను ప్రస్తావించారు. బీసీ వెల్ఫేర్ వసతిగృహ సంక్షేమ అధికారిణి కల్పవల్లీ, అనురాధ, గౌరీ కాత్యాయిని, సీహెచ్ సాయిరామ్, సీహెచ్ రాధాకృష్ణ, రజేష్ తదితరులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో..



రావులపాలెంలో..

హ్యాప్పీగా!
ప్రయాణం పండగే

- స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్
- ఉమ్మడి జిల్లాలో భారీ స్పందన
- ఫస్ట్ డే 8,283 మంది ప్రయాణం
- శనివారం 36 వేల మంది రాకపోక
- సెలవులు కావడంతో తక్కువ రద్దీ
- సోమవారం నుంచి కిటకిట
- 1.90 లక్షలకు పెరగొచ్చని అంచనా
- ఆర్టీసీ అధికారుల ప్రత్యేక ఏర్పాట్లు
- వాడపల్లి స్పెషల్ బస్‌లకు టిక్కెట్

(కాకినాడ/అమలాపురం- ఆంధ్రజ్యోతి)

రాష్ట్రప్రభుత్వం శుక్రవారం నుంచి ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణం పథకానికి అనూహ్య స్పందన లభిస్తోంది. మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తూ ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. కేవలం ఆధార్ చూపించి జీరో ఫేర్ టికెట్‌తో ప్రయాణించడం సరికొత్తగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చడంతో మహిళలు నీరాజనం పడుతున్నారు. ఆగస్టు 15న ప్రారంభమైన ఈ పథకం కింద తొలిరోజు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 8,283 మంది మహిళలు ఉచితంగా ఐదు రకాల ఫ్రీబస్సుల్లో ప్రయాణించారు. అది కూడా శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి 12 గంటల్లోపు. అంటే కేవలం తొలిరోజు కేవలం ఏడు గంటల వ్యవధిలో 8,283 మంది రికార్డుస్థాయిలో ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకోవడం విశేషం. రెండో రోజైన శనివారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 36 వేల మంది వరకు ఫ్రీగా ప్రయాణించినట్టు అంచనా. ప్రస్తుతం వరుస సెలవులు కావడంతో ఉచిత బస్సు ప్రయాణానికి రద్దీ అంతంతమాత్రంగానే ఉంది. సోమవారం నుంచి లక్షల్లో ప్రయాణిస్తారని అధికారులు అంచనా వేశారు.

కోనసీమలో కిటకిట

మహిళలు హ్యాప్రీగా ప్రయాణించారు.. ఉచిత బస్సుల్లో ఊరూరా తిరిగారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలు దాటిన తరువాత జిల్లా పరిధిలోని నాలుగు ఆర్టీసీ డిపోల పరిధిలో అర్ధరాత్రి వరకు 3441 మంది మహిళా ప్రయాణికులు ప్రయాణించినట్టు గణాంకాలు వెల్లడించాయి. ప్రయాణికులకు రూ.1,06,205 కలిసొచ్చింది. అత్యధికంగా కోనసీమ ముఖద్వారమైన రావులపాలెం డిపో నుంచి 1373 మంది ప్రయాణించగా అత్యల్పంగా రాజోలు డిపో నుంచి 421 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారు. అమలాపురం డిపో పరిధి నుంచి 725 మంది, రామచంద్రపురం డిపో పరిధి నుంచి 912 మంది శుక్రవారం అర్ధరాత్రి వరకు ప్రయాణించినట్టు సమాచారం. అయితే శనివారం ఈ సంఖ్య జిల్లావ్యాప్తంగా 10వేలకుపైనే ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా కొన్ని గ్రామీణ ప్రాంతాలకు బస్సు సర్వీసులు లేకపోవడం ఒక సమస్యగా మారింది. ఇప్పుడు ఫ్రీ బస్సు సర్వీసు ప్రారంభం కావడంతో తమ గ్రామాలకు కూడా బస్సు సర్వీసులను పునరుద్ధరించాలంటూ అప్పుడే ఆయా ప్రాంతాల మహిళలు ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెస్తున్నారు. సోమవారం నుంచి ఫ్రీ బస్సు సర్వీసుల్లో మహిళలు పోటెత్తే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు అంచనాలు వేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళల కోసం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు సర్వీసు పథకం అమలులో భాగంగా ప్రత్యేక రంగుల్లో ఫ్రీ బస్సులు ఉంటే మహిళా ప్రయాణికులు అప్రమత్తమై ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుందని మహిళలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అన్ని గ్రామాలకు బస్సు సర్వీసులు నడపాలంటే ఆర్టీసీకి శిరోభారమే.

సూపర్ హిట్ పథకం..

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా టీడీపీ ఇచ్చిన ఉచిత బస్సు పథకం శుక్రవారం నుంచి అమల్లోకి రావడంతో మహిళాలోకం సంబరాలు చేసుకుంటోంది. మహిళలు తమ ఆధార్‌కార్డులు చూపించగా గమ్యస్థానం ఆధారంగా టికెట్ చార్జీని ప్రస్తావిస్తూ కండక్టర్లు జీరోఫేర్ టికెట్ అందించారు. కాకినాడ జిల్లాలో ఏలేశ్వరం, కాకినాడ, తుని మూడు డిపోలు ఉన్నాయి. వీటి పరిధిలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి పన్నెండు వరకు మొత్తం 2,507 మంది మహిళలు ఉచితంగా వివిధ బస్సుల్లో ప్రయాణించారు. వీరిలో 48 మంది చిన్నారులు ఉన్నారు. అత్యధికంగా కాకినాడ డిపోలో 1009, ఏలేశ్వరం డిపోలో 595, తుని డిపో పరిధిలో 903 మంది మహిళలు ఫ్రీ ప్రయాణం ఉపయోగించుకున్నారు. వీరందరికి కలిపి చార్జీల రూపంలో రూ.95,667 ఫ్రీగా అమలైంది. కోనసీమ జిల్లాలో నాలుగు డిపోల్లో కలిపి తొలిరోజు 3,431 మంది ఉచితంగా ప్రయాణించారు. వీరిలో 94 మంది చిన్నారులు ఉన్నారు. అత్యధికంగా రావులపాలెం డిపో పరిధిలో 1,373, రామచంద్రపురం డిపో పరిధిలో 912, అమలాపురం డిపోలో 725, రాజోలు పరిధిలో 421 మంది ప్రయాణించారు. తద్వారా రూ.1.06 లక్షల టికెట్ చార్జీలు జీరో ఫేర్ టికెట్ కింద జారీ అయ్యాయి. అటు తూర్పుగోదావరి జిల్లాలో నాలుగు డిపోల పరిధిలో 2,345 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. అత్యధికంగా మహిళలు రాజమహేంద్రవరం డిపోలో ప్రయాణించారు.

వాడపల్లి స్పెషల్‌కు.. 'నో ఫ్రీ'..

వాడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే ప్రత్యేక బస్సుల్లో నో ఫ్రీ. జిల్లావ్యాప్తంగా వాడపల్లికి 22 బస్సు సర్వీసులు వివిధ డిపోల నుంచి నడుపుతున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 90 బస్సులు వస్తుంటాయి. ఈ బస్సు సర్వీసులన్నింటినీ ప్రత్యేక సర్వీసులుగా పరిగణిస్తూ ఆదేశాలు రావడంతో శనివారం తెల్లవారుజామునే డిపోలకు చేరుకున్న మహిళా భక్తులకు ఆర్టీసీ షాక్ ఇచ్చింది. స్పెషల్ సర్వీసులకు టిక్కెట్లు తీసుకోవాలని చెప్పడంతో ప్రయాణికులంతా అవాక్కయ్యారు. వాడపల్లి ఆలయానికి వచ్చిన ఆర్టీసీ ప్రత్యేక సర్వీసుల ముందు స్త్రీశక్తి పథకం వర్తించదని బోర్డులు పెట్టారు. వాడపల్లి ఆలయానికి వెళ్లే మహిళా భక్తులకు ప్రభుత్వం ఫ్రీ సర్వీసు వర్తింపజేసేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని మహిళా భక్తులు కోరుతున్నారు.

విద్యార్థినులకు ఊరట..

కాలేజీలకు వెళ్లే విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకొకసారి రూ.605 చెల్లించి ఆర్టీసీ నుంచి బస్ పాస్‌లు తీసుకునే వారమని.. ఉచిత బస్సు ప్రయాణ నిర్ణయం వల్ల ప్రయోజనం చేకూరిందని వేమగిరికి చెందిన విద్యార్థినులు నిహారిక, రేష్మ, సంధ్య, ధవళేశ్వరానికి చెందిన సాహితీ తెలిపారు. తూర్పుగోనగూడెంకు చెందిన తోట సత్యవతి, కండిక బుల్లెమ్మ, టి.వెంకటలక్ష్మి మాట్లాడుతూ తాము నెలకోసారి ఇస్కాన్ టెంపుల్‌కు వస్తామని, బస్సు టికెట్ రూ.30 ఉందని, ఆటో రూ.40 తీసుకునేవారని చెప్పారు. ఇవాళ ఉచితంగా ప్రయాణించామని, చాలా సంతోషంగా ఉందన్నారు. కొందరు ఉద్యోగులు మాత్రం నెలకు రూ.3 నుంచి రూ.4 వేలు ఖర్చు అయ్యేదని.. అది ఇవాళ మిగిలినట్టేనని ఆయా ఉద్యోగులు చెప్పడం గమనార్హం.

గుర్తింపుకార్డులేక..

రాజోలు నుంచి రాజమహేంద్రవరం వచ్చిన ప్రయాణికుల్లో ఎక్కువ మంది ఉచిత ప్రయాణం చేశారని ఒక కండక్టర్ తెలిపారు. 10 మంది గుర్తింపు కార్డులేక టికెట్లు తీసుకున్నారని.. వారికి తాము ఉచిత ప్రయాణం గురించి వివరించామన్నారు. ఇటువంటి పరిస్థితి అన్నిరూట్లలో కనిపించింది.

సోమవారం నుంచీ..

పథకం రెండో రోజైన శనివారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 36 వేల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించినట్టు అధికారులు అంచనా వేశారు. ప్రతిరోజు అర్ధరాత్రి 12 దాటిన తర్వాత ఆ రోజు మొత్తం జీరోఫేర్ టికెట్లు ఎన్ని జారీచేశారో లెక్కించి తద్వారా ఆరోజు ఫ్రీ బస్సు ప్రయాణాలెన్ని అనేది అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నారు. శనివారం ఒక్క కాకినాడ జిల్లాలోనే 11,500 మంది వరకు మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్టు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ప్రస్తుతం సెలవులు ఉన్న నేపథ్యంలో ఫ్రీ బస్సు ప్రయాణాలకు రద్దీ భారీ స్థాయిలో ఉండడం లేదని.. దీంతో ఆర్టీసీ సిబ్బందికి కొంత ఉపశమనం కలిగినట్టు అధికారులు చెబుతున్నారు. సోమవారం నుంచి ఉచిత బస్సు ప్రయాణం వినియోగించుకునే మహిళలు భారీ స్థాయిలో పెరుగుతారని అంచనా వేస్తున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సోమవారం నుంచి సరాసరి రోజుకు 1.90 లక్షల మందికిపైనే మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసే అవకాశం ఉందని ఆర్టీసీ ఉన్నతాధికారులు చెబుతున్నారు.



నేడో..రేపో!

- డీఎస్సీ మెరిట్ జాబితా ఛాన్స్
- 18న పక్కా అంటూ ప్రచారం
- సర్టిఫికెట్ల పరిశీలన బృందాలు
- ఉమ్మడి జిల్లా పోస్టులు 1241
- పరీక్షలు రాసింది 38,617

మెగా డీఎస్సీ మెరిట్ జాబితా, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ షెడ్యూల్ ఎప్పుడు విడుదలవుతుందా? అని అభ్యర్థులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఫలితాలకు సంబంధించి ప్రాథమిక, ఫైనల్ కీ విడుదలైనా మెరిట్ జాబితా విడుదలపై అభ్యర్థులు ఆత్రుతగా ఉన్నారు. వాస్తవానికి ప్రభుత్వం శనివారం (16) నుంచి విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని ప్రకటించినా.. నార్మలైజేషన్ ప్రక్రియ, టెట్ మార్కుల వెరిఫికేషన్ ప్రక్రియతో ఆలస్యం అవుతోందని భావిస్తున్నారు. ఓ పక్క మెరిట్‌లిస్టు నేడో, రేపో విడుదల అవుతోందంటూ సోషల్ మీడియాలో కొందరు వైరల్ చేస్తుంటే.. మరోపక్క జిల్లాల వారీగా వాట్సాప్ గ్రూపుల్లో ఆయా కేటగిరీల వారీగా తమ మార్కులను బేరీజు వేసుకునే పనిలో బిజీగా ఉన్నారు.

- కాకినాడ/ఆంధ్రజ్యోతి

- వివరాలు 7లో



మహిళలకు ఓ వరం..

సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌలభ్యం కల్పించడం మహిళలకు ఒక వరం. ఎక్కడకు వెళ్లాలన్నా రూపాయి ఖర్చు లేకుండా హ్యాపీగా వెళ్లి తిరిగిరావచ్చు. ఎంత దూరమైనా వెళ్లే అదృష్టం చంద్రబాబు మాకిచ్చారు. - ఎం.శ్రీలక్ష్మి, గృహిణి, అనపర్తి



విద్యార్థినులకు ఉపశమనం

ప్రతీరోజు చదువులు, ఉపాధి నిమిత్తం బస్సులో రాకపోకలు సాగించే మహిళలకు చార్జీల భారం నుంచి ఉపశమనం కలుగుతుంది. విద్యార్థినులకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల పాస్‌లు కొనాల్సిన పనిలేదు. దాంతో డబ్బులు ఆదా అవుతాయి. - ఐ.హెప్సిబా, విద్యార్థిని, మలికిపురం



మాలాంటి వారికి ఉపయోగం

చిరువ్యాపారం చేసుకునే మాలాంటి వారికి ఉచిత బస్సు పథకం చాలా ఉపయోగం. జిల్లాలోని గ్రామాలకు తిరుగుతూ పూజలకు హోమ సామాగ్రిని అమ్ముకుని జీవనం సాగిస్తున్నాం. టిక్కెట్టు లేకుండా ఉచితంగా వెళ్లే విధంగా ఈ పథకం పెట్టడం ఆనందంగా ఉంది. - కరప నాగరత్నం, ప్రయాణికురాలు, మండపేట



రోజువారీ ప్రయాణికులకు ఉపయోగం

నిత్యం పనుల మీద ప్రయాణించే మాలాంటి మహిళలకు సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకం ఎంతో ఉపయోగకరం. ఆ ఆ రాష్ట్రంలో మహిళలకు ఫ్రీబస్సు ఈ రాష్ట్రంలో ఫ్రీబస్సు అని వినడం తప్పచూడలేదు. కానీ నేడు మన రాష్ట్రంలో సీఎం చంద్రబాబు మహిళలకు ఫ్రీబస్సు పథకం ప్రవేశపెట్టడం చాలా ఆనందంగా ఉంది. - పి.సునీత, ఊడిమూడి



అలర్ట్!



కలెక్టర్ మహేష్‌కుమార్

- రానున్న రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్ష సూచన
- టెలీకాన్ఫరెన్సులో అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్
- కలెక్టరేట్ సహా ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు
- జిల్లాలో విద్యుత్‌శాఖలోనూ కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

అమలాపురం, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి): ఏపీ విపత్తుల నిర్వహణ స్పందన సంస్థ చేసిన వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మహేష్‌కుమార్ శనివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్సులో అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కోనసీమ జిల్లాలో ప్రధానమైన డ్రెయిన్లు, కాల్వల్లో పూడికతీతలు తొలగించాలని ఆదేశించారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుల వివరాలు తెలుసుకుని వారిని వెనక్కు రప్పించాలని సూచించారు. వర్షాల సమయంలో ప్రజలు అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప బయటకు రావద్దని, ఎటువంటి ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. కలెక్టరేట్‌లో 08856293104తో కంట్రోల్ రూము ను ఏర్పాటుచేశామని, అత్యవసర పరిస్థితుల్లో ఈ నంబరును సంప్రదించాలని సూచించారు. అలాగే డివిజన్ కేంద్రాల్లోనూ కంట్రోల్ రూములు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో భవన స్థితిగతులు పరిశీలించి ఏవైనా శిథిలావస్థలో ఉంటే ఆ పాఠశాల యాజమాన్యాలను అప్రమత్తంచేసి ప్రత్యామ్నాయ భవనాల్లోకి మళ్లించాలని, రెవెన్యూ, పోలీసు, విద్యుత్‌శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ

జిల్లా పరిధిలోని 22 మండలాల్లో విద్యుత్‌శాఖ అధికారులు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.రాజేశ్వరి ఆ శాఖాధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా అవాంతరం ఏర్పడితే ముందు జాగ్రత్తగా సిద్ధంచేసుకున్న యంత్ర పరికరాలు, సిబ్బందితో స్పందించి వాటి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఎస్ఈ జిల్లాలోని డీఈఈలు, ఏఈలను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపోయినా, స్తంభాలు పడిపోయినా, విద్యుత్ వైర్లపై చెట్ల కొమ్మలు పడిపోవడం వంటి పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆ సమాచారాన్ని విద్యుత్‌శాఖ ఏర్పాటుచేసిన టోల్‌ఫ్రీ నంబర్లకు తెలియజేయాలని కోరారు. విద్యుత్‌శాఖ టోల్‌ఫ్రీ నంబరు 1912, కంట్రోల్ రూము నంబరు 9440904477కు సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా కొనసాగించాలని ఆమె కోరారు.

దివ్యాంగ పెన్షన్‌ల పరిశీలన పూర్తి

- పరిశీలనకు హాజరుకాని వారి పెన్షన్ నిలుపుదల
- 40 శాతం కంటే తక్కువ దివ్యాంగత్వం ఉంటే పెన్షన్ నిలుపుదల

అమలాపురం రూరల్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా కింద ప్రతీ నెల పంపిణీ చేస్తున్న దివ్యాంగ పెన్షన్లకు సంబంధించి పరిశీలన పూర్తయింది. ఈ ఏడాది జనవరి నుంచి పెన్షన్ల పరిశీలన కార్యక్రమాన్ని వైద్యుల బృందం పర్యవేక్షణలో చేపట్టారు. మరికొందరికైతే వెరిఫికేషన్ చేయించుకోవాలని ఆదేశాలిచ్చారు. పరిశీలన అనంతరం అన్ని కేటగిరీలకు సంబంధించిన దివ్యాంగత్వం శాతాలను పెన్షన్ వెబ్‌సైట్‌కు అనుసంధానం చేశారు. దివ్యాంగులు ఎవరికైతే పెన్షన్ నిలుపుదల చేశారో వారి వివరాలను ఇప్పటికే సచివాలయాల లాగిన్‌లో ఉంచడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు చెబుతున్నారు. సంబంధిత నోటీసులను సచివాలయాల్లో డౌన్లోడ్ చేసుకుని పెన్షన్‌దారులకు అందజేసి వారి వద్ద నుంచి ఎకనాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలని, ఈ ప్రక్రియను ఈనెల 25వ తేదీలోగా పూర్తిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. నోటీసు అందిన 30 రోజుల్లో మాత్రమే వాటిపై ఎవరైనా అప్పీలుకు వెళ్లవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దివ్యాంగ పెన్షన్ వెరిఫికేషన్‌కు హాజరుకానివారి పెన్షన్‌ను సెప్టెంబరు నుంచి నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రధానంగా 85 శాతం పైబడి దివ్యాగత్వం ఉండి మంచానికే పరిమితమైన వారికి రూ.15వేల చొప్పున ప్రతీ నెల పెన్షన్ అందిస్తున్నారు. వైద్యుల బృందం పరిశీలన అనంతరం అర్హులైనవారికి యథావిధిగా రూ.15 వేల పెన్షన్ సెప్టెంబరు నుంచి అందిస్తారు. పరిశీలనలో దివ్యాంగత్వం 85 శాతం కంటే తక్కువగా ఉండి 40శాతం కంటే ఎక్కువ ఉన్నట్టయితే హెల్త్ పెన్షన్ నుంచి దివ్యాంగ పెన్షన్‌కు అనగా రూ.6 వేలు పెన్షన్‌గా మార్పు చేస్తారు. 40శాతం కంటే దివ్యాంగత్వం తక్కువగా ఉంటే పెన్షన్‌దారుల వయసు 60 ఏళ్లు పైబడి ఉన్నట్టయితే వారికి రూ.15వేలకు బదులుగా వృద్ధాప్య పెన్షన్‌గా పరిగణించి రూ.4వేల పెన్షన్ మంజూరు చేస్తారు. 40 శాతం కంటే దివ్యాంగత్వం తక్కువగా ఉండి 60ఏళ్లు లేని వారికి సెప్టెంబరు నుంచి పెన్షన్ నిలుపుదల చేయడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. పరిశీలనకు హాజరుకానివారు పెన్షన్లను సెప్టెంబరు నుంచి నిలుపుదల చేస్తారు. అర్హత ఉండి ఒకవేళ పెన్షన్ రద్దయితే పాత సదరం సర్టిఫికెట్, సచివాలయం నోటీసు తీసుకుని సమీపంలోని జీజీహెచ్, ఏరియా ఆసుపత్రికి వెళ్లి సంబంధిత వైద్యునితో వెరిఫికేషన్ చేయించుకుని నిబంధనల ప్రకారం సర్టిఫికెట్‌ను పొందాలని సూచించారు. ఆ సర్టిఫికెట్‌ను మిగిలిన పత్రాలతో కలిపి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు అప్పీలు చేసుకోవచ్చు.



పోతవరం ముగ్గుబట్టీల వద్ద అమరణ, రిలే దీక్షల్లో పాల్గొన్న రైతులు

ముంపునీరు సమస్యను వెంటనే పరిష్కరించాలి

నిరాహార దీక్ష, ఎమ్మెల్యే గిడ్డి హామీతో విరమించిన రైతులు

పి.గన్నవరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పోతవరం ముగ్గుబట్టీ సమీపంలో వరిచేలలో ముంపునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ స్థానిక రైతుల్లో ఒకరు ఆమర నిరహార దీక్ష, పలువురు రైతులు శనివారం రిలే దీక్షలు చేపట్టి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కొద్ది గంటల్లోనే విరమించారు. పోతవరం ముగ్గుబట్టీ ఎగువన రాజుపాలెం ఏనుగు కాల్వ నుంచి వచ్చే మిగులునీరు దిగే తూరలు మూసుకుపోవడంతో సుమారు 160 ఎకరాల పంట భూమి ముంపుబారిన పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యతో గత కొన్నేళ్లుగా తొలకరి పంటను కోల్పోతున్నామని, ఈ విషయమై అధికారులకు ప్రజాప్రతినిధులకు చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని కొలు రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. దీంతో రైతులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే గిడ్డి సందర్శించి వారితో మాట్లాడారు. అనంతరం ముంపు ప్రాంతాన్ని పరిశీలించి సమస్యపై వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పూడికతీత పనులు చేపట్టి ముంపు నుంచి వరిచేలను కాపాడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతో రైతులు దీక్ష విరమించారు.

ఉద్ధృతమవుతున్న గోదావరి 4.25 లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి విడుదల 6

వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.62.78 లక్షలు 6

అత్తారింటికి వెళ్లొస్తూ తిరిగిరాని లోకాలకు.. లారీ ఢీకొని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి 7

అంబయ్యా.. అదిరిందయ్యా!



- జాజికాయ, జాపత్రి సాగులో రాణిస్తున్న యండపల్లి రైతు
- సుమారు పదేళ్ల క్రితం అంతరపంటగా సాగు..
- నేడు ఏపుగా కాపు కాస్తున్న కాయలు..
- స్థానిక వ్యాపారులకు విక్రయం

(కాకినాడ, యు.కొత్తపల్లి-ఆంధ్రజ్యోతి)

జాజికాయ, జాపత్రి మార్కెట్లో డిమాండ్ ఉన్న ఐటమ్.. కేరళలో మాత్రమే కనిపించే ఈ పంటను.. మన కాకినాడ జిల్లాలోనూ ఓ రైతు సుమారు పదేళ్లుగా అంతరపంటగా సాగుచేస్తున్నారు. ఆయన వేసిన పంట ఆశాజనకమైన దిగుబడి ఇస్తుండడంతో ఆయన ప్రయత్నం ఫలప్రదమైందని చెప్పొచ్చు. ఈనేపథ్యంలో ఆయనపై ఆంధ్రజ్యోతి ఆదివారం ప్రత్యేకకథనం..

తనకున్న భూమిలో ఆ రైతు అరటి సాగు వేసేవారు.. అరటి తోటలు తుపాన్లకు, ఈదురుగాలులకు దెబ్బతిని కూలిపోతుండడంతో నష్టం వాటిల్లేది. ఇక లాభం లేదనుకున్న ఆయన పామాయిల్ సాగుపై మొగ్గుచూపారు. చెట్లు పెద్దగా పెరగడంతో అంతరపంటగా కోకో వేశారు. ఆ పంటను కోతులు పాడు చేస్తుండడంతో ఆ పంటను కూడా విరమించుకున్నారు. ఓ రోజు పశ్చిమగోదావరి జిల్లాలోని ఓ రైతు జాజికాయ, జాపత్రిని అంతరపంటగా వేశారని తెలిసి చూసేందుకు వెళ్లారు. అక్కడ చెట్లు ఏపుగా పెరిగి కాయలు కాస్తుండడాన్ని గమనించి కడియపులంకలో జాజి మొక్కను వేశారు. అది కాస్తా ఫలప్రదం కావడంతో తనకున్న 20 ఎకరాల్లో అరుదైన జాజికాయ, జాపత్రిని సాగు చేస్తున్నారాయన. వాస్తవానికి ఒకే చెట్టు కాయ నుంచి జాజికాయ, జాపత్రి వస్తాయి. మార్కెట్లో వీటికి డిమాండ్ ఎక్కువ.

అరటిలో నష్టంరావడంతో...

కాకినాడజిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం యండపల్లి గ్రామానికి చెందిన గంధ్ర అంబయ్య 20 ఎకరాల ఆసామి.. వివిధ రకాల పంటలను సాగు చేస్తుంటారు. ప్రధాన పంటగా ప్రస్తుతం ఆయన పామాయిల్ సాగు చేస్తున్నారు. మొదట్లో ఆయన అరటి పంట వేయగా.. అది తుపాన్లకు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయేది. దీంతో నష్టాలబారిన పడిన ఆయన తర్వాత పామాయిల్ సాగు వేశారు. పామాయిల్ చెట్ల మధ్య ఖాళీలో అంతరపంటగా కోకో వేసినా.. ఆ పంటను కోతులు పాడుచేసేవి. దీంతో ఆయన జాజికాయ, జాపత్రిలను వేశారు.

అంతరపంటగా జాజికాయ సాగు

సాధారణంగా ఈ పంట మనప్రాంత భూముల్లో పండడం అరుదు. ఎక్కువగా కేరళ వంటి చల్లదనం ఉన్న ప్రాంతాల్లో పండుతాయి. ఈ నేపథ్యంలో 2016లో తొలుత కడియపులంక నుంచి దేశివాళీ జాజికాయ మొక్కలు ధర రూ.200 చొప్పున కొనుగోలు చేసి అంబయ్య తన తోటలో నాటారు. ఆ మొక్కలు ఏపుగా పెరుగుతుండడంతో.. నేల అనుకూలంగా ఉందని భావించిన ఆయన మరికొన్ని హైబ్రీడ్ మొక్కలను మొక్క ఒక్కొక్కటి రూ.400 చొప్పున కేరళ నుంచి రప్పించారు. ముందుగా వేసిన దేశీవాళీ మొక్కలు ఆరేళ్లకే కాపునకు రాగా, రెండేళ్ల తర్వాత వేసిన హైబ్రీడ్ మొక్కలు నాలుగేళ్లకే కాపు కొచ్చాయి. రెండూ ఒకేసారి కాపునకు రావడంతో రైతు అంబయ్య పంట పండింది. ఇక్కడ ప్రత్యేకత ఏమిటంటే దేశీవాళీ మొక్క పదడుగుల ఎత్తు ఎదిగాక కాపుకొస్తే.. హైబ్రీడ్ మొక్క నాలుగైదు అడుగుల ఎత్తులోనే కాయలు కాసేవి. తొలుత దేశీవాళీ మొక్కలు 10, హైబ్రీడ్ మొక్కలు ఆరు తీసుకొచ్చిన అంబయ్య ప్రస్తుతం వందలాది మొక్కలను నాటారు. ఒక మొక్క పూర్తిస్థాయిలో ఫలాలను అందించాలంటే పదేళ్ల సమయం పడుతుందని రైతు అంబయ్య అంటున్నారు. దేశీవాళీ కాయ సైజు చిన్నగా, హైబ్రీడ్ పెద్దగా ఉంటున్నాయంటున్నారు. అలాగే దేశవాళీ దిగుబడి అధికంగా ఉంటే, హైబ్రీడ్‌లో కాయల దిగుబడి తక్కువగా ఉంటుందన్నారు.



నీడనిచ్చే వాతావరణం..

సాధారణంగా ఈ జాజికాయ, జాపత్రి పంటను నీడన మాత్రమే వేసుకోవాలి. 30 డిగ్రీల వాతావరణంలో తోట పంటలుగా వేస్తేనే మొక్కలు బాగా ఎదుగుతాయి. లేకుంటే చనిపోతాయి. అలాగే పామాయిల్‌తోపాటు కొబ్బరిలో అంతరపంటగానూ వేసుకోవచ్చు. రెగ్యులర్‌గా నీటితడులు ఇచ్చుకుంటే సరిపోతుంది.

దిగుబడి ఇలా..

ప్రస్తుతం రైతు అంబయ్య తోటల్లో వేసిన జాజికాయ, జాపత్రిచెట్లు ఒక్కో చెట్టు సుమారు వందకాయలు కాస్తోంది. వీటిలో అనేక రకాల మొక్కలు ఉన్నాయని కేరళలోని రీసెర్చ్ సెంటర్లో కేరళ శ్రీ, విశ్వశ్రీ, నోవా, కింగ్, కొపుత్రా, పునాపున్ పేరుతో అందుబాటులో ఉంచారని అంటున్నారు. తాను మాత్రం దేశీవాళీ, విశ్వశ్రీని తీసుకొచ్చానంటున్నారు. ప్రస్తుతం తన వద్ద పండిన పంటను కిరాణా షాపుల వారికి విక్రయిస్తున్నట్టు రైతు అంబయ్య చెబుతున్నారు. కిలో మేస్(జాపత్రి) ధర రూ.2500కు, జాజికాయలు రూ.వెయ్యి వరకు విక్రయిస్తున్నారు.

ఎందుకు వాడతారంటే..

జాజికాయ అనేది పండు లోపల ఉండే గింజ, జాపత్రి అంటే ఆగింజను కప్పి ఉంచే ఎర్రటి పొర.జాజికాయలను సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. అలాగే ఆయుర్వేదంలో కూడా పలు అనారోగ్య సమస్యలకు ఔషధంగా వాడతారు. జాజికాయ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, నిద్రలేమిని తగ్గించడానికి, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.

మిరియాలు, వక్క కూడా..

ప్రస్తుతం రైతు అంబయ్యతోటలో వక్క, మిరియాలు వంటి వాటిని అంతర పంటగా సాగు చేస్తున్నారు. అవి కూడా మరికొన్ని నెలల్లో సాగుకు వచ్చే అవకాశం ఉందని ఆయన చెబుతున్నారు. కేవలం తన సొంత పరిజ్ఞానంతోనే ఈ సాగు చేపట్టానని, ఉద్యానశాఖాధికారుల నుంచి ఎటువంటి సూచనలు తీసుకోలేదని ఆయన తెలిపారు.

సేంద్రియ విధానంలోనే సాగు

- గంధ్ర అంబయ్య, రైతు, యండపల్లి, యు.కొత్తపల్లి



నేను, నాకున్న ఎకరాల్లో వందలాది మొక్కలు వేశాను. పూర్తిగా సేంద్రియ విధానంలోనే సాగు చేస్తున్నాను. పంట పూర్తి లాభదాయకంగానే ఉంది. పామాయిల్ తోటల్లో మూడు చెట్లకు మధ్యలో మొక్కలు నాటితే దిగుబడి బాగుంటుంది. మొక్కకి మొక్కకి మధ్య 20 అడుగుల దూరం ఉండాలి. ఎకరానికి 50 మొక్కలు వేశాను. ఈ మొక్క సుమారు వందేళ్ల పాటు బతుకుతుంది. పదేళ్ల తర్వాత దిగుబడి అధికమవుతుంది. ఈమొక్కల్లో మేల్, ఫిమేల్ రెండూ ఉన్నాయి. మెడిసిన్ ప్లాంట్ కావడంతో తెగుళ్ల బెడద పెద్దగా ఉండదు. మిగిలిన పంట కంటే వీటి ద్వారా ఆదాయం బాగుంది.

ముకుందా..ముకుందా!

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

రాజమహేంద్రవరంకల్చరల్, ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): స్థానిక గౌతమిఘాట్‌లో ఉన్న ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం యజ్ఞసేవ, మధ్యాహ్నం ఇస్కాన్ నిర్వహించిన పోటీలో గెలుపొందిన 300మంది విద్యార్థులకు జర్మనీ దేశం నుంచి వచ్చిన శ్రీకృష్ణ భక్తుడు సనత్‌నాధన్, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. మధ్యాహ్నం ఉట్టి ఉత్సవం,సాయంత్రం విశ్వశాంతి యజ్ఞం, వాహన సేవలు, శ్రీకృష్ణ లీలా ప్రవచనాలు, తెప్పోత్సవం, రాత్రి కుంభాభిషేకం జరిగింది. 2006లో సరిగ్గా బలరామ జయంతినాడు, రాజమహేంద్రవరం ఇస్కాన్ మందిరాన్ని ప్రారంభించామని రవీంద్ర చైతన్య హిమా నిమాయిదాస్ తెలిపారు.



రాజమహేంద్రవరం ఇస్కాన్ మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు





రాజమహేంద్రవరంలోని ఇస్కాన్ మందిరం వద్ద ఉట్టికొడుతున్న దృశ్యం, అమలాపురంలోని ఓ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు

సత్యదేవుడి సన్నిధిలో..

అన్నవరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కళామందిరంలో స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులనుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అర్చకస్వాములు గోపూజ శాస్త్రోక్తంగా చేపట్టారు. ఈవో సుబ్బారావు దంపతులతోపాటుగా అధిక సంఖ్యలో భక్తులు గోపూజలో పాల్గొన్నారు. శ్రీగోకులంలో ఉన్న కృష్ణభగవానుడికి విశేషపూజలు నిర్వహించారు. రాత్రి 8గంటలకు కొండపై రామాలయం, తొలిపావంచావద్ద యాదవసామాజిక వర్గం ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమంనిర్వహించారు.



అన్నవరం ఆలయప్రాంగణంలో ఉట్టికొడుతున్న భక్తులు



కాజులూరు మండలం గొల్లపాలెంలో ఉట్టికొడుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్



శ్రీకృష్ణుడు వేషధారణలో చిన్నారులు



వెన్న కోసం ఉరకలేస్తున్న బాలుడు

గోదావరి తీరాన మార్మోగిన శ్రీహరినామ సంకీర్తన

పి.గన్నవరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీపట్టాభి రామస్వామి ఆలయ సన్నిధిలో గరుడవేగ టీమ్, రామసేతు భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిపై శ్రీపట్టాభిరామస్వామి ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపానికి తీసుకుని వచ్చారు. మహిళలు పసుపు, చందనంతో కలశపాత్రలో తీసుకువచ్చిన జలాలను స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకపూజలు అనంతరం శ్రీశ్రీశ్రీ సాయిదత్త నాగానంద సరస్వతి స్వామి భక్తులకు ప్రవచనాలను వినిపించారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు.



పి.గన్నవరంలో లడ్డూగోపాలుడు, రాధాకృష్ణుడు, సుదర్శనమూర్తిలకు అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం



వాడపల్లిలో వేంకటేశ్వరస్వామి

స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.62.78లక్షలు

ఆత్రేయపురం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామి వారికి సుప్రభాత సేవ,నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మి హోమం, బాలభోగం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి తిరువీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భారీ లైన్లలో స్వామివారిని దర్శించుకుని తులభారాలు, కానుకులు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామి వారి శనివారం ఒక్కరోజు ఆదాయం రూ.62.78 లక్షలు లభించినట్టు ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.



ఆలయ తిరువీధుల్లో భక్తుల రద్దీ

ఉధృతమవుతున్న గోదావరి

4.25 లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి విడుదల

ధవళేశ్వరం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రవాహంలో కురుస్తున్న వర్షాల వల్ల ఉప నదులు ప్రాణహిత, ఇంద్రావతి నుంచి వరద ప్రవాహం వస్తుండడంతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువు నుంచి వస్తున్న వరద ప్రవాహంతో ధవళేశ్వరం వద్ద 24గంటల వ్యవధిలో 1.75 లక్షల క్యూసెక్కులకు పైగా వరద పెరిగింది.శనివారం సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ ధవళేశ్వరం, ర్యాలీ, మద్దూరు ఆర్మ్‌లోని మొత్తం గేట్లను 1మీటరు మేర, విజ్జేశ్వర ఆర్మ్‌లలోని మొత్తం గేట్లను అరమీటరు మేర పైకెత్తి 4,25,5 94 క్యూసెక్కులను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. దీంతో ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదైంది. వ్యవసాయ అవసరాల కోసం డెల్టా కాలువలకు నీటి విడుదలను మరింత తగ్గించారు. తూర్పు డెల్టాకు 2వేల క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 200 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 500క్యూసెక్కులు చొప్పున మొత్తం 2700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎగువున భద్రాచలం వద్ద క్రమంగా పెరుగుతున్న నీటి మట్టం శనివారం సాయంత్రానికి 29.60 అడుగులకు చేరుకుంది.



ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటి ప్రవాహం

ప్రభుత్వ బడి చిన్నారులు.. ఆంగ్లంలో దిట్టలు



ఆంగ్లంలో ప్రసంగిస్తున్న భావనరాజి, సుహాన

సామర్లకోట, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొంచాల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న ముమ్మిడి భావనరాజి, ఈది సుహానాలు కలిసి చేసిన ఆంగ్ల ప్రసంగం పలువురు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆకట్టుకుంది. కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా రెండున్నర నిమిషాల పాటు గుక్క తిప్పుకోకుండా ఇద్దరూ ఆంగ్లంలో ప్రసంగించారు. స్వాతంత్ర్య దినోత్సవం, మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యామిత్ర కిట్‌ల పంపిణీ, ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును ఈ సందర్భంగా వివరించారు. కాగా చిన్నారులకు ఆ రీతిలో ఆంగ్లంలో ప్రసంగం చేసేలా శిక్షణ ఇచ్చేందుకు మార్గదర్శకులైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీఎస్ఎన్ మూర్తిని పలువురు గ్రామస్థులు అభినందించారు.



ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా సానా సతీష్‌బాబు ఏకగ్రీవం

కాకినాడసిటీ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి ఎన్నికైన ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. ఈ మేరకు శనివారం మంగళగిరిలో రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ నియామకపత్రం అందజేశారు.సతీష్‌బాబును బీసీసీఐ కార్యదర్శి జయ్ షా ప్రత్యేకంగా అభినందించారు.అలాగే ఆయనను ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, చింతపల్లి అర్జున్, క్రికెట్ అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

మందపల్లి శనేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

కొత్తపేట, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మందపల్లి శనేశ్వర(మందేశ్వర) స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజాము నుంచే స్వామివారి సర్వదర్శనాలకు తైలాభిషేకాలకు క్యూ కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేట జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ.1,91,581 ఆదాయం వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్, ఈవో దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు.

ఉత్కంఠభరితంగా బాస్కెట్‌బాల్ పోటీలు



పిఠాపురం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పిఠాపురంలోని పాతబస్టాండు మునిసిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరుగుతున్న 10వ రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు మూడో రోజు శనివారం ఉత్కంఠభరితంగా జరిగాయి. బాలబాలికల విభాగాల్లో సెమీఫైనల్స్‌లో బెర్త్ కోసం 13 ఉమ్మడి జిల్లా జట్లు మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. పోటీలను తిలకించేందుకు క్రీడాభిమానులు భారీగా వచ్చారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి, పిఠాపురం బాస్కెట్‌బాల్ ప్లేయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కమ్యూనిస్టు ఉద్యమం పునరేకీకరణ జరగాలి

- పేదరికం తగ్గితే కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణీ ఎందుకు?
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టుల చీలిక వల్ల రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే తీవ్రంగా నష్టపోయాం, ఈ నేపథ్యంలో కమ్యూనిస్టులు మరింత సమర్థవంతంగా, సమరశీలంగా పనిచేయాలంటే కమ్యూనిస్టు ఉద్యమం పునరేకీకరణ జరగాలని పిలుపునిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. దేశంలో ప్రధానమైన కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ, సీపీఎం మరింత ఐక్యతతో ముందుకు సాగాలని అనుకుంటున్నామని వ్యాఖ్యానించారు. శనివారం రాజమహేంద్రవరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 25శాతం పేదరికం తగ్గించామని ప్రధాని నరేంద్రమోదీ గొప్పగా చెప్పుకుంటున్నారని, ఒక వేళ దేశంలో అంత పేదరికమే తగ్గితే ఉచితంగా అన్ని కోట్ల మందికి బియ్యం, గోధుమలు వంటివి ఎందుకిస్తున్నారని రామకృష్ణ ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వంలో అదానీ, అంబానీలు, కోటీశ్వరులను పోషిస్తున్నారు తప్ప పేదరికం తగ్గలేదని, వారి జీవన ప్రమాణాలు పెరగలేదన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను మోసం చేస్తున్నాయని, పోలవరం సమస్యలపై దశల వారీ ఉద్యమం చేస్తామన్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తామని మోదీ చెబుతుంటే దానికి సీఎం చంద్రబాబు మాట్లాడకపోవడం ఏమిటని అన్నారు. తాము ప్రస్తుతం పేద, బలహీన వర్గాల వారికి ఇళ్ల స్థలాల కోసం ఉద్యమిస్తున్నామన్నారు. మోదీ, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను నట్టేట ముంచారని, ఎవరికి ఉద్యోగాలిచ్చిన పాపాన పోలేదన్నారు. నిరుద్యోగభృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేయకపోతే తాము ఉద్యమించకతప్పదని అన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కేవీవీ ప్రసాద్, జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, కె.రాంబాబు, వి.కొండలరావు, సప్పా రమణ, పి.లావణ్య, అల్లం వెంకటేశ్వరరావు, సీహెచ్ సునీల్, త్రిమూర్తులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

- లేకుంటే ఉద్యమిస్తాం
- సీపీఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి బేబీ
- పోలవరం నిర్వాసిత ముంపు ప్రాంతాల్లో పర్యటన



ఇందుకూరు సభలో మాట్లాడుతున్న ఎంఏ బేబీ

దేవీపట్నం/కూనవరం/కోరుకొండ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పోలవరం నిర్వాసితుల కోసం నిర్మించిన పునరావాస కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించలేదని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని సీపీఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ హెచ్చరించారు. శనివారం పోలవరం నిర్వాసిత ప్రాంతాల్లో పర్యటించేందుకు వచ్చిన ఆయన తొలుత మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు కేంద్ర కమిటీ సభ్యుడు బి.లోకనాథం, సీపీఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి బి.కిరణ్ ఇతర నాయకులు స్వాగతం పలికారు. అక్కడ ఆయన గిరిజన సాంప్రదాయంలో భాగమైన కొమ్మును బేబీ తలపై ధరించారు. అనంతరం కొద్దిసేపు నాయకులతో మాట్లాడి అక్కడ నుంచి దేవీపట్నం బయల్దేరారు. తాళ్లూరు, నాగులపల్లి పునరావస కాలనీలో పర్యటించారు. అనంతరం ఇందుకూరు వన్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా వేల కుటుంబాలు మునిగిపోతున్నాయన్నారు. నిర్వాసితుల్లో 85శాతం మంది ఆదివాసీలు ఉన్నారన్నారు. పోలవరం నిర్వాసితులందరికీ గౌరవప్రదమైన పునరావాసం కల్పించాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉందని, కానీ సుదీర్ఘకాలంగా పూర్తి నిర్లక్ష్యం జరిగినట్టు స్పష్టమవుతోంది. నిర్మాణాల్లో నాణ్యత లోపం కారణంగా వర్షాలకు శ్లాబుల నుంచి నీళ్లు కారిపోతున్నాయని, మరుగుదొడ్లు కూడా సక్రమంగా నిర్మించలేదని, తాగునీటి సౌకర్యం పూర్తిస్థాయిలో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు.ఉపాధి కోసం ప్రతిరోజు 30 నుంచి 40 కిలోమీటర్లు నడకన వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పీహెచ్‌సీ నిర్మించినా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, పునరావాస గృహాలకు అర్హులైనవారు సైతం దూరమయ్యారని వివరించారు. వీటిపై ప్రభుత్వం స్పందించాలని బేబీ డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను పరిశీలిస్తామని ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. ప్రజల సమస్యలు విన్నవించుకునేందుకు నోడల్ అధికారి సైతం అందుబాటులో లేరని విమర్శించారు.

జెండాలు పీకేస్తాం

అఖిలపక్షం నాయకులు

కూనవరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పోలవరం పరిహారం తీసుకున్న రైతుల భూములలో పాతిన జెండాలను అధికారులతో పీకిచ్చేస్తామని అఖిలపక్షం నాయకులు అన్నారు. పరిహారం తీసుకుని స్థానికంగా లేని కొంతమంది రైతుల భూములను పేద గిరిజనులకు పంచుతామని ఇటీవల సీపీఎం గిరిజన సంఘం ఆ భూముల్లో జెండాలు పాతిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక సినిమా హాల్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకుడు పాయం వెంకయ్య మాట్లాడుతూ సీపీఎం పార్టీ గిరిజనులకు గిరిజన నేతరులకు మధ్య వివాదం సృష్టిస్తోందన్నారు. నీళ్ల వచ్చేంతవరకు భూమి గల రైతులు వ్యవసాయం చేసుకోవచ్చని అప్పటి ప్రభుత్వం పరిహారం ఇచ్చినప్పుడు చెప్పిందని.. ఆ భూములను లాక్కోవడానికి సీపీఎంకు ఏమి హక్కు ఉందని ప్రశ్నించారు. టీడీపీ అరకు పార్లమెంట్ ప్రతినిధి ఎడపల్లి భాస్కరరావు మాట్లాడుతూ ఈ విషయాన్ని ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవికి దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. అవసరమైతే ఆదివారం పర్యటించే సీపీఎం కేంద్ర కమిటీతో అక్కడి రైతులు మాట్లాడి సమస్య పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఒకరి భూములు మరొకరు లాక్కోవడం చట్ట విరుద్ధమన్నారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు గడేసులు ప్రేమ్‌చంద్, బీజేపీ చింతూరు నాయకుడు దాసరి రమణరెడ్డి, వైసీపీ నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు, ఆవుల మరియదాసు, ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంజ అనిల్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడో.. రేపో..!

- మెగా డీఎస్సీ మెరిట్ జాబితా విడుదలయ్యే అవకాశం
- అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు బృందాల ఏర్పాటు
- ఉమ్మడి జిల్లాలో మొత్తం టీచర్ పోస్టులు 1241
- పరీక్షలు రాసింది 38,617 మంది

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

మెగా డీఎస్సీ ఫలితాల కోసం ఎదురుచూస్తున్న వారికి కూటమి సర్కారు శుభవార్త వినిపించినా.. తుది ఫలితాల విడుదల్లో జాప్యంపై గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈనెల ఒకటో తేదీన కీ విడుదల చేసిన విద్యాశాఖ ఈనెల 15లోపు మెగా డీఎస్సీ-2025 ఫలితాలను విడుదల చేస్తామని ఆరోజే ప్రకటించింది. దీంతో డీఎస్సీ అభ్యర్థుల్లో ఆనందం నెలకొంది. ఇప్పటికే కీ పరిశీలనతో ఓ నిర్ణయానికి వచ్చిన అభ్యర్థులు మెరిట్ జాబితా కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. 16 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన, నెలాఖరునాటికి కొత్త టీచర్ల పోస్టింగులు, శిక్షణ అన్నీ చకచకా జరిగిపోతాయని ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ఇంకా ఫైనల్ మెరిట్ లిస్టు విడుదల చేయకపోవడంపై నిరాశ చెందుతున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా డీఎస్సీకి ఎక్కువ మంది దరఖాస్తు చేశారు. అన్ని మేనేజ్‌మెంట్లకు కలిపి 1241 పోస్టులు ఉండగా 63,004 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో పోస్టుకు సగటున 50 దరఖాస్తులు రావడంతో అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అయితే ఈసారి పురుషుల కన్నా మహిళలే దరఖాస్తు నమోదులో ముందున్నారు. కేటగిరీల వారీగా ఓసీ-5120, బీసీ-ఏ 2810, బీసీ-బీ 6991, బీసీ-సీ 554, బీసీ-డీ 3636, బీసీ-ఈ 568, ఎస్సీ గ్రేడ్-1 87, ఎస్సీ గ్రేడ్-2 2572, ఎస్సీ గ్రేడ్-3 10,066, ఎస్టీ 6,213, ఈడబ్ల్యూఎస్ 3,782, అలాగే దివ్యాంగుల కేటగిరీ నుంచి వీహెచ్ 159, హెచ్‌హెచ్ 36, ఓహెచ్ 847, ఎంఐ ఆరుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. జూన్ ఆరు నుంచి జూలై ఏడు వరకు 26 రోజుల పాటు పరీక్షలు నిర్వహించారు.

పోస్టుల వివరాలు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1241 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. స్కూల్ అసిస్టెంట్ 608, పీఈటీలు 210, ఎస్జీటీ 423 పోస్టులు ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు తెలుగు 65, హిందీ 78, ఆంగ్లం 95, గణితం 64, ఫిజికల్ సైన్స్ 71, బయోలాజికల్ సైన్స్ 103, సోషల్ 132, వ్యాయామవిద్య 210 ఉద్యోగాలతో పాటు సెకండరీ గ్రేడ్ టీచర్ల ఉద్యోగాలు ఉన్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమానికి సంబంధించి ఫిజికల్ సైన్స్ 3, బయోలాజికల్ సైన్స్ 4, స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య 1, ఎస్జీటీలు 104 మొత్తం 112 ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. ప్రత్యేక విద్యకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 13 టీజీటీలు, 3 పీఈటీలు, 15 ఎస్జీటీలతో కలిపి 31 పోస్టులు ఉన్నాయి. జోన్-2 (ఉమ్మడి తూర్పు, పశ్చిమ, కృష్ణా)కు సంబంధించి ఏపీఆర్ఎస్, ఏపీఎంఎస్, ఏపీఎస్‌డబ్ల్యూ, బీసీ, సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి పీజీటీ 49, టీజీటీ 272, పీడీ 3, పీఈటీ 24తో కలిపి మొత్తం 348 ఉపాధ్యాయపోస్టులు భర్తీ చేయనున్నారు.

జాప్యానికి కారణాలు...

మెరిట్ జాబితా విడుదల్లో జాప్యానికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. టెట్ మార్కులను కొందరు అభ్యర్థులు తప్పులతడకలుగా పొందుపరచడం, నార్మలైజేషన్ ప్రక్రియలు, న్యాయస్థానాల్లో ఉన్న అభ్యంతరాలను అధిగమించడం, వరుస సెలవుదినాలు రావడం వంటి పలు కారణాలతో విడుదల ఆలస్యమవుతోందనే ప్రచారం సాగుతోంది. టెట్ మార్కులపై అభ్యంతరాలను స్వీకరించి మారిన మార్కులతో సవరించిన డీఎస్సీ తుది మార్కుల స్కోర్ కార్డులను ఈనెల 14న విడుదల చేశారు. ఏపీ డీఎస్సీ వెబ్‌సైట్‌లో మార్కులు ఉంచారు. ఇంకా టెట్ మార్కులపై ఎవరికైనా అభ్యంతరాలుంటే ఆన్‌లైన్‌లో పంపవచ్చని సూచించారు. అలా వచ్చిన వాటిని పరిశీలించి తుది మెరిట్ జాబితాను ప్రకటించనున్నారు. అయితే ఈనెల 18 నాటికి విడుదలయ్యే సూచనలు అధికంగా కనిపిస్తున్నాయి. అనంతరం మెరిట్ కమ్ రోస్టర్ విధానంలో టీచర్ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. జిల్లాలో డీఎస్సీ పోస్టులకు సంబంధించి అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని పాఠశాల విద్య డైరెక్టర్ విజయరాజు ఆదేశించారు. అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు ప్రతి 50 మందికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయనున్నారు. కాకినాడ జిల్లాలో 25 బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి బృందంలో ఒక ఎంఈఓ, హెచ్ఎం, డిప్యూటీ తహశీల్దార్ ఉండేలా చూశారు.

ఈ సారి పోటీ అధికమే..

డీఎస్సీకి ఈసారి పోటీ అధికంగానే ఉంది. ఎస్జీటీ పోస్టులకు డీఎడ్ శిక్షణ పొందిన వారు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు బీఎడ్ శిక్షణ పొందిన వారు అర్హులు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కూడా పోటీ అధికంగా ఉండే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 35 వేల నుంచి 40 వేలమంది పోటీ పడనున్నారు. 2018 డీఎస్సీలో ఒక పోస్టుకు 101 మంది పోటీపడ్డారు. ఎస్జీటీలో ఒక్కో ఖాళీకి 101 మంది పోటీపడగా, స్కూల్ అసిస్టెంట్ విభాగంలో ఒక్కో పోస్టుకు 124మంది పోటీపడ్డారు. స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పోస్టుల్లో ఒక్కో పోస్టుకు 94 మంది పోటీపడ్డారు. ఆ లెక్కన చూస్తే ప్రస్తుత డీఎస్సీలో పోటీ అధికంగానే ఉందని భావిస్తున్నారు.

ఆ వివరాలు పంపండి..

డీఎస్సీ 2025లో నోటిపై చేయబడిన పోస్టుల సంఖ్య, మేనేజ్‌మెంట్ వారీగా, కేటగిరీ వారీగా, మీడియం, సబ్జెక్టుల వారీగా వివరాలు పంపాలని ఇప్పటికే డీఈవో, ఆర్జేడీలకు ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిసింది. ఆగస్టు 31, 2025 నాటికి అందుబాటులో ఉన్న ఖాళీల సంఖ్య, డీఎస్సీ 2025లో ఖాళీలను భర్తీ చేయడానికి పాఠశాలలను గుర్తించడం, కేటగిరీ-4/3లో ఉపాధ్యాయులు లేని పాఠశాలలు, బదిలీ చేయబడిన కానీ, బదిలీ చేసిన, రిలీవ్ కాని ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలు, ఇలా పలు వివరాలు పంపాలని పాఠశాల విద్య డైరెక్టర్ నుంచి ఉత్తర్వులు అందినట్టు చెబుతున్నారు.

సత్యదేవుడి సన్నిధిలో ఉచిత బస్సు ప్రారంభం



ఉచిత బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

అన్నవరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): వివిధ ప్రాంతాల నుంచి సత్యదేవుడి సన్నిధికి విచ్చేసే భక్తులకు రత్నగిరి నుంచి సత్యగిరి కొండకు చేరుకునేందుకు అరబిందో ఫార్మా అందజేసిన ఉచిత బస్సును శనివారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా భక్తుల ఇబ్బందులు తెలుసుకుని వాటిని పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతకుముందు ఆమె స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

సముద్రంలోకి పంపా నీరు విడుదల

98 అడుగుల నీటిమట్టం ఉండేలా చూడాలని ఉన్నతాధికారుల ఆదేశం



వరద గేట్ల ద్వారా పంపా జలాలు విడుదల చేస్తున్న దృశ్యం

అన్నవరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఎగువప్రాంతాల్లో 2 రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంపా రిజర్వాయర్ నీటి మట్టం పెరుగుతుండడంతో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. ముందుజాగ్రత్త చర్యగా పంపా నీటిని వరదగేట్ల ద్వారా సముద్రంలోకి విడుదల చేశారు. ప్రస్తుతం నీటిమట్టం 99 అడుగులు ఉండగా 98 అడుగులు నిర్వహణ చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించారని డీఈ సంతోష్‌కుమార్ తెలిపారు. ఎగువప్రాంతాల నుంచి 600 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌కు చేరుతుండగా 600 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

తిరుపతి-విశాఖ మధ్య 14 వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు



సామర్లకోట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): విశాఖ-తిరుపతిల మధ్య సామర్లకోట మీదుగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే ఉన్నతాధికారులు సెప్టెంబరు 25 వరకూ 14 వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపనున్నట్టు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా వెల్లడించారు. ఈ మేరకు సామర్లకోట రైల్వే ఉన్నతాధికారులకు అందిన సమాచారం ఇలా ఉంది. 08547 నంబరు గల రైలు విశాఖ-తిరుపతి మధ్య సెప్టెంబరు 24 వరకూ ప్రతీ బుధవారం విశాఖలో బయలుదేరనుంది. అలాగే 08548 నంబరు గల రైలు తిరుపతి-విశాఖల మధ్య సెప్టెంబరు 25 వరకూ ప్రతీ గురువారం తిరుపతిలో బయలుదేరనుంది. 08547 నంబరు గల ప్రత్యేక వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖలో ప్రతీ బుధవారం రాత్రి 7.35 గంటలకు బయలుదేరుతుంది. అనకాపల్లి, యలమంచిలిల మీదుగా అన్నవరం స్టేషన్‌కు రాత్రి 8.38 గంటలకు చేరుతుంది. సామర్లకోటకు రాత్రి 9.08 గంటలకు చేరుతుంది. రాజమహేంద్రవరానికి 9.53 గంటలకు చేరుతుంది. నిడదవోలు, తణుకు, భీమవరం, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంటల మీదుగా తిరుపతికి గురువారం ఉదయం 9.15 గంటలకు చేరుతుంది. ఈ ప్రత్యేక వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు ఆగస్టు 20,27, సెప్టెంబరు 3,10,17,24 తేదీల్లో విశాఖ నుంచి 6 ట్రిప్‌లుగా బయలుదేరుతుంది. 08548 నంబరు గల తిరుపతి-విశాఖల మధ్య వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు తిరుపతిలో ప్రతీ గురువారం రాత్రి 9.50 గంటలకు బయలుదేరుతుంది. రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, గుడివాడ, కైకలూరు, భీమవరంటౌన్, తణుకు, నిడదవోలుల మీదుగా రాజమహేంద్రవరం స్టేషన్‌కు ఉదయం 6.43 గంటలకు చేరుతుంది. సామర్లకోటకు ఉదయం 7.28 గంటలకు, అన్నవరం స్టేషన్‌కు 7.58 గంటలకు చేరుతుంది. యలమంచలి, అనకాపల్లి, దువ్వాడల మీదుగా విశాఖకు శుక్రవారం మధ్యాహ్నం 11.30 గంటలకు చేరుతుంది. ఈ వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఆగస్టు 21,28 సెప్టెంబరు 4, 11, 18, 25లలో తిరుపతి నుంచి 6 ట్రిప్‌లుగా బయలుదేరుతుంది. ఈ వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలులో సెకండ్ ఏసీ-2 బోగీలు, థర్డ్ ఏసీ-3 బోగీలు, థర్డ్ ఏసీ ఎకానమి-2 బోగీలు, స్లీపర్ క్లాసుకు చెందిన 8 బోగీలు, జనరల్ 4 బోగీలు, ఎస్ఎల్ఆర్‌డీ-1, ఈవోజీ-1 చొప్పున మొత్తం 21 ఎల్‌హెచ్‌బీ బోగీలతో విశాఖ-తిరుపతి-విశాఖల మధ్య రాకపోకలు సాగించనుంది. ఈ రైళ్లలో ప్రయాణించేవారు రిజర్వేషన్ టిక్కెట్ల కోసం సమీప రైల్వే స్టేషన్లలో బుకింగ్ కార్యాలయాలలో సంప్రదించాలని రైల్వే పీఆర్వో కార్యాలయం నుంచి అందిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఐ.పోలవరంలో అడవిపంది స్వైరవిహారం

నలుగురికి గాయాలు



చికిత్స పొందుతున్న వెంకటరాజారావు

ఐ.పోలవరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం ఐ.పోలవరం, కేశనకుర్రు గ్రామాల్లో శనివారం అడవిపంది స్వైరవిహారం చేసింది. పలువురిని తీవ్రంగా గాయపరిచింది. గాయపడినవారిలో ఐ.పోలవరానికి చెందిన దంగుడుబియ్యం వెంకటరాజారావు, బొలిశెట్టి రాంబాబు, వ్యవసాయకూలీ గుత్తుల త్రివేణీపద్మావతి, దంగేటి వెంకటరెడ్డి ఉన్నారు. తీవ్రంగా గాయపడిన బాధితులను టి.కొత్తపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దంగుడుబియ్యం వెంకటరాజారావుకు కాలు, చెయ్యి విరగడంతో కాకినాడ తరలించారు. కోటిపల్లి తదితర ప్రాంతాల నుంచి ఇటీవల అడవిపందులు గ్రామాల్లోకి చొరబడుతున్నాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రెండుసార్లు మండలంలో అడవిపందులు చొరబడగా హతం చేయడం జరిగిందన్నారు. కాగా శనివారం స్వైరవిహారం చేసిన అడవిపందిని కేశనకుర్రులో హతం చేసినట్టు సమాచారం. అడవిపంది నలుగురిపై దాడి చేయడంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



మరణించిన రత్నరాజు

కొవ్వూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతిచెందినట్టు కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం మట్లపాలెం గ్రామానికి చెందిన బొక్కా రత్నరాజు (45) తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవంలో గోదావరి గట్టుపై ఉన్న గెస్ట్‌హౌస్‌లో పనిచేస్తున్నాడు. శనివారం విద్యుత్‌మోటారును పైకి తీస్తుండగా మోటారు జారి పడి వైర్లపై పడడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలు సేకరించారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవపంచనామా నిర్వహించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ విభేదాల కారణంగా గత 10 సంవత్సరాలుగా విడిగా ఉంటున్నాడు. మృతుడి అన్న కొడుకు బొక్కా లక్ష్మణ్ అందించిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు.

అత్తారింటికి వెళ్లొస్తూ తిరిగిరాని లోకాలకు...

లారీ ఢీకొని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి



సాయినిరంజన్ (ఫైల్)

ఆలమూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): అత్తారింటికి వెళ్లి వస్తూ లారీ ఢీకొని యువకుడి మృతిచెందిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పెదపళ్ల వద్ద శనివారం జరిగింది. ఆలమూరు ఎస్ఐ జి.నరేష్ కథనం ప్రకారం.. కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన వల్లూరి సాయినిరంజన్ (28) హైదరబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగం చేస్తున్నాడు. గతేడాది ఆగస్టు 23న వివాహమైంది. శనివారం ఉదయం పశ్చిమగోదావరి జిల్లా తణుకు అత్తవారింటికి వెళ్లి తిరిగి ద్విచక్రవాహనంపై పయనమయ్యాడు. పెదపళ్ల కొత్తూరు సెంటర్ నుంచి అచ్యుతాపురం వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పెదపళ్ల కోళ్లఫారం సమీపంలో అతడిని లారీ వేగంగా వచ్చి ఢీకొంది. తలకు తీవ్ర గాయామై అపస్మారక స్థితికి వెళ్లిపోవడంతో సాయినిరంజన్‌ను రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. శవపరీక్ష నిమిత్తం మృతదేహన్ని మండపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. వివాహమై ఏడాది కాకుండానే సాయినిరంజన్ మరణించడంతో బంధువులు బోరున విలపిస్తున్నారు.

యువకుడి అదృశ్యం...

అక్విడెక్టుపై బైక్, చెప్పులు, దుస్తులు, యాసిడ్‌బాటిల్



అదృశ్యమైన గోవిందరాజులు

ముమ్మిడివరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కర్రివానిరేవు గ్రామానికి చెందిన అద్దంగి గోవిందరాజులు (30) అదృశ్యంపై కేసు నమోదైంది. శ్రావణ శుక్రవారం సందర్భంగా గోవిందరాజులు భార్య భవానీని పూజా సామగ్రి కొనేందుకు గురువారం సాయంత్రం మురమళ్ల తీసుకెళ్లి తిరిగి ఇంటి దగ్గర దింపి యానాంలో తాను పనిచేసే చోట ఒక వ్యక్తి సొమ్ములు ఇవ్వాలని తీసుకుని వస్తానని చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో భార్య భవానీ భర్తకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో గోవిందరాజుల స్నేహితులకు ఫోన్ చేసినా ఆచూకీ తెలియలేదు. దీంతో ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్‌కు భవానీ ఫిర్యాదు చేసింది. గోవిందరాజులు కోసం గాలింపు చర్యలు చేపడుతుండగా అన్నంపల్లిలోని కొత్త అక్విడెక్టుపై గోవిందరాజులు మోటారు సైకిల్, చెప్పులు, దుస్తులతో పాటు సగం ఉన్న యాసిడ్ బాటిల్ కనిపించింది. దీంతో ఆరు పడవలపై గోవిందరాజుల కోసం అన్నంపల్లి అక్విడెక్టు నుంచి బలుసుతిప్ప వరకు గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం సాయంత్రం వరకు అతడి ఆచూకీ లభ్యం కాలేదు. గోవిందరాజులు గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఎక్కడికైనా వెళ్లిపోయాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దిశగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేశారు.



అన్నంపల్లి నూతన అక్విడెక్టుపై ఉంచిన మోటారు సైకిల్, దుస్తులు, యాసిడ్ బాటిల్



గోదావరిలో గాలిస్తున్న దృశ్యం

దుబాయ్‌లో చిక్కుకున్న అంబాజీపేట యువకుడు

ఏజెంటు మోసం

కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారుల జోక్యం



కనకరాజు

అమలాపురం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): గల్ఫ్ దేశాలకు పంపిస్తామని ఏజెంట్లు చేస్తున్న మోసాల్లో మరో యువకుడు చిక్కుకున్నాడు. అతడిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట గ్రామానికి చెందిన పొన్నాడ మంగ కుమారుడైన పొన్నాడ కనకరాజు ఒక నకిలీ ఏజెంటు చేసిన మోసంలో చిక్కుకున్నాడు. నెలకు రూ.50వేలకు పైగా జీతం వస్తుందని నమ్మబలికి కేవలం 8 గంటల పని మాత్రమే గల్ఫ్‌లో చేయాల్సి ఉంటుందని కనకరాజును దుబాయ్‌కు పంపించారు. అయితే ఏజెంట్ చెప్పిన మాటలకు, అక్కడ ఉన్న పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. సరైన పని దొరకక పోవడం, అక్కడ యజమానులు పెట్టే ఇబ్బందులను భరించలేని పరిస్థితుల్లో తల్లి మంగకు తన కష్టాన్ని కుమారుడైన కనకరాజు చెప్పుకున్నాడు. దాంతో పొన్నాడ మంగ అమలాపురం కలెక్టరేట్‌లో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను ఆశ్రయించింది. ఎన్నో అప్పులుచేసి తన కుమారుడు ఏజెంటు మాటలు నమ్మి దుబాయ్‌లో మోసపోయాడని, అతడిని స్వస్థలానికి రప్పించాలని కలెక్టర్ మహేష్‌కుమార్‌ను అభ్యర్థించింది. దీనిపై స్పందించిన కలెక్టర్ మైగ్రేషన్ సెంటర్ నోడల్ అధికారి కె.మాధవి ఇచ్చిన ఆదేశాలతో కనకరాజును ఇండియాకు రప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దుబాయ్‌లో కనకరాజు పడుతున్న ఇబ్బందులు గుర్తించిన అధికారులు ఇండియాకు రప్పించేందుకు విదేశీ రాయబార మంత్రిత్వశాఖ అధికారులతో సంప్రదింపులు చేసి కనకరాజును తీసుకొచ్చే చర్యలు చేపట్టామని నోడల్ అధికారి కె.మాధవి, సమన్వయ అధికారి గొల్ల రమేష్ తెలిపారు.

అనారోగ్య సమస్యలతో కలత చెంది...

ఉరేసుకున్న యువకుడు



మరణించిన అప్పారావు

మోతుగూడెం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా చింతూరు మండలం మోతుగూడెం జెన్‌కో కాలనీకి చెందిన యువకుడు శుక్రవారం రాత్రి 10 గంటలకు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సాధిక్ తెలిపిన వివరాలు ప్రకారం. మోతుగూడెం ఏపీ జెన్‌కో భవ్య హెల్త్‌కేర్ సెంటర్లో పనిచేస్తున్న గోసాని అప్పారావు (34) గతంలో 24 గంటల అపెంటిసైటిస్ సర్జరీ చేయించుకున్నాడు. అప్పటి నుంచి తీవ్రమైన అనారోగ్య సమస్యల వల్ల మానసికంగా కలత చెందుతున్నాడు. ఈ నేపథ్యంలో తాను నివసిస్తున్న ఇంటో ఇనుపరాడ్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, నాలుగేళ్ల కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని చింతూరు ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ సాధిక్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

రత్నగిరిపై వ్రత మండపాల్లో వర్షం నీరు

భక్తుల అసహనం

వ్రతాలు నిలుపుదలచేసిన ఈవో

అన్నవరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో రూ.వెయ్యి వ్రత మండపాల్లో శ్లాబ్ పెచ్చులూడి వర్షం నీరు పడడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. విషయం ఈవో సుబ్బారావు దృష్టికి చేరడంతో నీరు కారే వ్రత మండపాల్లో వ్రతాలు నిలిపి మిగిలిన మండపాల్లో చేపట్టాలని ఆదేశించారు.



పొంగి పొర్లిన 'అలుగువాగు'

ఎటపాక, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎగువప్రాంతం నుంచి వరదనీరు వచ్చి చేరడంతో అలుగువాగు ప్రాజెక్టు పొంగి పొర్లింది. అల్లూరి జిల్లా ఎటపాక మండలం అచ్యుతాపురం గ్రామం వద్ద ఉన్న అలుగువాగు ప్రాజెక్టు శనివారం వరదనీటి ప్రవాహంతో ఉధృతంగా ప్రవహించింది. దీంతో వరదనీరు కుడి, ఎడమ కాల్వల నుంచి వాగుల్లోకి ప్రవహించింది. ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడంతో ఇప్పటివరకు ప్రాజెక్టు నిండలేదు. ఇటీవల వర్షాలకు ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. ఇదిలా ఉంటే ప్రాజెక్టు దిగువన గిరిజనులు చేపల వేటను సాగించారు.



గోదావరి గట్టు.. మేఘాల జట్టు...

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ వద్ద మేఘాలు కమ్ముకుని కనువిందు చేశాయి. ఈ అందమైన దృశ్యాన్ని ఆంధ్రజ్యోతి కెమెరా క్లిక్ మనిపించిందిలా..

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్ రాజమహేంద్రవరం

నిత్యావసరాల పంపిణీ

అంతర్వేది, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): అంతర్వేది పల్లిపాలెం గ్రామానికి చెందిన కామాడి దుర్గాప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. దుర్గాప్రసాద్ తల్లిని శనివారం ఆయన పరామర్శించి కుటుంబానికి అవసరమైన నిత్యావసరాలు అందించారు.



అంతర్వేది: వేషధారణల్లో చిన్నారులు

కృష్ణం వందే జగద్గురుమ్

- ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు
- కృష్ణుడు, గోపికల వేషధారణలు
- భక్తులతో ఆలయాలు కిటకిట





మామిడికుదురు: గోపికల వేషధారణలో విద్యార్థినులు, అమలాపురం: ఒక విద్యాలయంలో కృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు





అమలాపురంలో రాధాకృష్ణుల వేషధారణ, ముమ్మిడివరంలో గోపికల వేషధారణలు

అమలాపురం రూరల్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ప్రతీ వీధి గోకులంగా మారిపోయింది. ప్రతీ ఇంట్లో చిన్నారులను చిన్నికృష్ణులు, రాధమ్మ, గోపికల వేషధారణలు చేసేందుకు తల్లులంతా యశోదలుగా మారిపోయారు. అమలాపురం పట్టణ పరిసర గ్రామాల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను నయనానందకరంగా నిర్వహించారు. కొందరు బృందావనం సెట్టింగులు వేస్తే మరికొన్ని వీధులు గోకులాలుగా మారిపోయాయి. బాలకృష్ణుని లీలలను మనసుకు హత్తుకునేలా ఆధ్యాత్మిక వేత్తలు వివరించారు. చిన్నికృష్ణునితో గోపికల రాసలీలలు ఘట్టాలను ప్రదర్శించారు. ఇక రాధమ్మతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని ప్రేమ పూర్వకంగా చిన్నారులు ప్రదర్శన రూపంగా వివరించారు. జనుపల్లిలోని ఇస్కాన్ మందిరంలోని శ్రీమదనోగోపాల్ భజన్ కుటీర్‌లో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. శ్రీకృష్ణుని లీలలపై శివానంద నిమాయిదాస్ ప్రవచనం చేశారు. ఇస్కాన్ భక్తులు సద్భుజదాస్, యశోమతినందనదాస్, మురళీ తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేడుకల్లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్‌కుమార్, జనసేన నాయకులు లింగోలు పండు, పిండి రాజా, కల్వకొలను తాతాజీ, గ్రామసర్పంచ్ గానాల భారతి తదితరులు పాల్గొన్నారు. ఇస్కాన్ వ్యవస్థాపకుడు భక్తివేదాంత స్వామి ప్రభుపాదులవారి జన్మదిన వేడుకలు నిర్వహించారు. రావులచెరువులో కృష్ణ మందిరం వద్ద శ్రీరామ సేవాసమితి వారితో గొవ్వాల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో కృష్ణాష్టమి నిర్వహించారు. చిన్నారులకు రాధాకృష్ణ, గోపికల వేషధారణల పోటీలు నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త రేలంగి కుమార్‌శంకర్‌గౌడ్ శ్రీకృష్ణ తత్వాన్ని వివరించారు. కార్యక్రమంలో గొవ్వాల నాగరాజు, కుడుపూడి సూర్యనారాయణ, వాసంశెట్టి రాంబాబు, చిదానంద మూర్తి తదితరులు పాల్గొన్నారు. అమలాపురం శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మాజీ ఛైర్‌పర్సన్ దూడల వీరీతాదేవి ఆర్థిక సాయంతో పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ సభ్యులు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. వేషధారణ పోటీలతో పాటు కృష్ణతత్వాన్ని వివరిస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కొవ్వూరి గాయత్రి, యెండూరి సీత, పప్పొప్పుల ఇందిర, దూడల ఫణి తదితరులు పాల్గొన్నారు. కృష్ణాష్టమిలో భాగంగా దేవస్థానం ప్రాంగణంలో వందలాది మంది చిన్నారులు, యువతీ యువకులు ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీకృష్ణ వేషధారణ పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గొల్లగూడెం రామకృష్ణ వీధిలో వేంచేసి ఉన్న శ్రీవేణుగోపాలకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి నిర్వహించారు. పట్టపగలు సాయిరామ్, తారకేశ్వరి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ఉట్ల సంబరం జరిపారు. ఫస్ట్ స్టెప్ ప్లేస్కూలులో కృష్ణాష్టమి వేడుకలు సంప్రదాయ బద్ధంగా జరిపారు. శ్రీకృష్ణ వేషధారణ పోటీల్లో విజేతలకు ఆయా కేంద్రాల వద్ద బహుమతులు అందజేశారు. అమలాపురం శ్రీవిద్యానిధి విద్యా సంస్థల ప్రాంగణంలో అధినేత ఏబీ నాయుడు ఆధ్వర్యంలో, స్థానిక భాష్యం పాఠశాలలో జోనల్ ఇన్‌చార్జి జవ్వాది వెంకటశ్రీనివాస్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): వక్కలంక, గంగలకుర్రు, మాచవరం, గంగలకుర్రు అగ్రహారం, నందంపూడి, కె.పెదపూడి తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కృష్ణుడి మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. మాచవరం శ్రీకృష్ణుడి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, కూటమి నేతలు కృష్ణుడ్ని దర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. చిన్నారులకు వేసిన కృష్ణుడు, గోపికమ్మ వేషాధరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

అల్లవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, ఉట్టు కొట్టే కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. బెండమూర్లంకలో శ్రీకృష్ణాష్టమి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. గీతా పారాయణం, శ్రీకృష్ణనామ సంకీర్తనలు, యాదవుల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ట్రస్టు వ్యవస్థాపకుడు గుర్రం కృష్ణమూర్తి, గుర్రం రామకృష్ణ, గుర్రం కొండలరావు, గుర్రం బాబ్జి, నామన కృష్ణ, చిన్నికల్యాణి, గుర్రం దొరబాబు, గిడుగు భాస్కరరావు, కసిరెడ్డి పుల్లాజీ తదితరులు పాల్గొన్నారు. అల్లవరం, దేవగుప్తం, గొల్లపాలెం, ఓడలరేవు గొల్లపాలెం, కొమరగిరిపట్నం, గోడితిప్ప తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి.

ముమ్మిడివరం, (ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి వేడుకలు ముమ్మిడివరంలో ఘనంగా జరుపుకున్నారు. కృష్ణుడికి ఇష్టమైన అటుకులు, బెల్లం, కాయం, వెన్న, పాలు, పెరుగు, మీగడలను నైవేద్యంగా సమర్పించి పూజలు జరిపించారు. చిన్నారులకు గోపిక కృష్ణుల వేషధారణల్లో అలంకరించి వేడుకలు చేశారు. బాలకృష్ణుడి పాదాలను ఇంటి ముంగిట్లో వేసి శ్రీకృష్ణుడు రావాలని ఆహ్వానించారు. సాయంత్రం ఉట్టికొట్టి వేడుకలు జరుపుకున్నారు. ముమ్మిడివరం విష్ణాలయంలోని శ్రీదేవి, భూదేవి సమేత కేశవస్వామికి ప్రత్యేక పూజలు జరిపించారు. శ్రీవేణుగోపాలస్వామి వారికి, శ్రీమదనగోపాలస్వాములకు లక్ష తులసీ పూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివెళ్లి పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం ముమ్మిడివరం, క్రాపచింతలపూడి తదితర చోట్ల ఉట్టికొట్టి వేడుకలు జరుపుకున్నారు.

అంతర్వేది, (ఆంధ్రజ్యోతి): అంతర్వేది దేవస్థానం చెరువుగట్టు వద్ద శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ప్రధాన రహదారి వద్ద ఉట్టి కొట్టి వేడుకలు నిర్వహించారు. సఖినేటిపల్లి, కేశవదాసుపాలెం, అంతర్వేది వేంకటేశ్వరస్వామి ఆలయం తదితర ప్రాంతాల్లో జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టి యువత ఉత్సాహంతో సందడి చేశారు. కార్యక్రమంలో అంతర్వేది దేవస్థానం శ్రీకృష్ణయాదవ సంఘం సభ్యులు, ఆయా గ్రామాల యువత, భక్తులు పాల్గొన్నారు.

కాట్రేనికోన, (ఆంధ్రజ్యోతి): చెయ్యేరులో శనివారం టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బాలూ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చిన్నారుల మురళీ కోలాటం ఎంతగానో ఆకట్టుకుంది. ఈవేడుకల్లో అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ సెంటర్ సిబ్బంది దొడ్డా కాశీ, శేఖర్, రమణమూర్తి పాల్గొన్నారు. రాత్రి ఉట్ల సంబరాలు, యాదవుల నృత్యాలతో ముగింపు కార్యక్రమం జరిగింది. ఈవేడుకల్లో టీడీపీ మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు, సొసైటీ ఛైర్మన్ త్సవటపల్లి శ్రీను, సర్పంచ్ చెల్లి సురేష్, ఉపసర్పంచ్ నారాయణమూర్తి, జిల్లా యాదవ సంఘం గౌరవాధ్యక్షుడు కోరశిఖ సుబ్రహ్మణ్యం మాస్టారు, మట్టా రాంబాబు, కోరశిఖ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మామిడికుదురు దీప్తి స్కూలులో విద్యార్థినీ విద్యార్థులు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణల్లో అలరించారు. చిన్నికృష్ణుని వేషధారణలు వేసిన చిన్న కన్నయ్యలు ఉట్టికొట్టే కార్యక్ర మాలు కన్నుల పండుగగా నిర్వహించారు. విద్యార్థులు కోలాటం ఆడి అలరించారు. అప్పనపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పాతగుడి వద్ద కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఆయా చోట్ల గోపూజ, ఉట్టికొట్టే కార్యక్రమాలతో పాటు శ్రీకృష్ణుడికి భారీగా అన్నప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం నిర్వహించిన ఊరేగింపులో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మలికిపురం, (ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి సందర్భంగా పలు ప్రాంతాల్లో వేడుకలను నిర్వహించారు. పలు ప్రాంతాల్లో యువకుల ఉట్టికొట్టే కార్యక్రమాలు చేపట్టారు. కృష్ణుని మందిరాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలువురు పిల్లలను కృష్ణుడు, గోపికల వేషధారణల్లో తీర్చిదిద్దారు.

ఐ.పోలవరం, (ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పశువుల్లంకలో చిన్నారుల శ్రీకృష్ణ వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. పలు ప్రాంతాల్లో ఉట్టికొట్టి కృష్ణాష్టమి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. కృష్ణాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కేశనకుర్రు శ్రీకృష్ణాలయంలో అధిక సంఖ్యలో భక్తులు విశేష పూజలు చేశారు.

ఉప్పలగుప్తం,(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉట్టి సంబరాల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భీమనపల్లి, గొల్లవిల్లి, పెదగాడవిల్లి, ఎస్.యానాం, కూనవరం, సన్నవిల్లి, ఉప్పలగుప్తం, చల్లపల్లి, గోపవరం, విలసవిల్లి తదితర గ్రామాల్లో ఉట్టి సంబరాలు పెద్దఎత్తున నిర్వహించారు.

యానాం, (ఆంధ్రజ్యోతి): యానాంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శనివారం యానాం వృద్ధాశ్రమం ఆధీనంలోని బేబీకేర్ సెంటర్‌లో చిన్నారులను గోపిక, కృష్ణుడు, రాధ వేషధారణలు వేసి అలరించారు.

సీఆర్‌జడ్ పరిధిలో అనధికార విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

- అధికారులకు గ్రామస్తుల ఫిర్యాదు



ఓడలరేవు తీరంలో వివాదాస్పదమైన ఆక్వా చెరువుల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం వేసిన పిల్లర్లు

అల్లవరం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా ఓడలరేవు సముద్ర తీరంలోని సీఆర్‌జడ్ పరిధిలో తమ సంఘం భూముల్లో ఆక్వా చెరువులకు కొత్తగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు వేయవద్దని గ్రామస్తులు అడ్డు చెప్పడంతో వివాదాస్పదమైంది. విద్యుత్ శాఖ అత్యుత్సాహంతో నిబంధనలకు విరుద్ధంగా సీఆర్‌జడ్ పరిధిలోని చెరువులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసింది. అవి సంఘానికి చెందిన భూములని, ఎట్టి పరిస్థితుల్లో ట్రాన్స్‌ఫార్మర్ వేయవద్దంటూ సంఘం సభ్యులు ఆందోళనకు దిగి అధికారులకు ఫిర్యాదు చేశారు. సదరు ఆక్వా రైతు తీరం భూముల్లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు సిమెంటు పిల్లర్లు వేశారు. దీంతో గ్రామస్తులు వెళ్లి గొడవకు దిగి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదని అడ్డు తగిలారు. ఓడలరేవు తీరంలో సీఆర్‌జడ్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ వద్దంటూ గ్రామస్తులు ఫిర్యాదు చేశారని విద్యుత్ శాఖ ఏఈ బి.వెంకటేశ్వరరావు అన్నారు. అవి సీఆర్‌జడ్ పరిధిలో ఉన్న భూములని తహశీల్దార్‌కు లేఖ రాశామన్నారు. ఇదిలా ఉండగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు అనధికార లైన్లు శీర్షికన ఇటీవల ఆంధ్రజ్యోతి దినపత్రికలో కథనం వెలువడిన సంగతి విదితమే.

పీఆర్సీ కమిషన్ తక్షణం ఏర్పాటుచేయాలి



అమలాపురంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు బాపూజీ తదితరులు

అమలాపురం టౌన్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): తక్కువ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది సభ్యత్వం కలిగిన ఏకైక సంఘంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీజీఈఈ నిలిచిందని జిల్లాశాఖ అధ్యక్షుడు మద్దాల బాపూజీ పేర్కొన్నారు. ఉద్యోగులకు రక్షణగా ఉండడమే కాకుండా వారి విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు కాశీభట్ల రామసూర్యనారాయణ పిలుపు మేరకు శనివారం అమలాపురం తాలూకా అధ్యక్షుడు కె.కామేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బాపూజీ తొలుత కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జేఏఎస్ రాజ్‌కుమార్, నాయకులు లక్ష్మణ్‌కుమార్, సూర్యనారాయణ, రాజు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేది ఆలయానికి పోటెత్తిన భక్తులు



స్వామివారి హోమంలో పాల్గొన్న భక్తులు

అంతర్వేది, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. నిత్యాభిషేకం, సుదర్శన హోమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల తాకిడితో ఆలయమంతా కిటకిటలాడింది. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. 5వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా క్యూలైన్లో తాగునీటి సదుపాయం కల్పించి ఏర్పాట్లు చేశారు. స్వామి వారి ప్రసాద విక్రయాల, ప్రత్యేక దర్శనాలు, వివిధ సేవల ద్వారా రూ.1,56,041, అన్నదాన ట్రస్టు విరాళం ద్వారా రూ.1,80,591 మొత్తం రూ.3,36,632 ఆదాయం వచ్చిందని ఆలయ ఏసీ వరప్రసాద్ తెలిపారు.

మత్స్యకారులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

మామిడికుదురు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కరవాక మత్స్యకారులకు అండగా ఉంటానని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. 2018-19లో ఓఎన్జీసీ సీఎస్సార్ నిధుల నుంచి మంజూరైన రూ.76లక్షల సద్వినియోగంపై ఉన్న అంతరాలను తొలగించేందుకు ఎమ్మెల్యే శనివారం కరవాక గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓఎన్జీసీ వారు కరవాకలోని మూడు మత్స్యకార సొసైటీలకు చెందిన 72మంది సకాలంలో సద్వినియోగం చేసుకోలేకపోవడం వల్ల ఆ మొత్తాన్ని వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఓఎన్జీసీ అధికారులకు చూచించినట్టు తెలిపారు. ఎమ్మెల్యే మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఓఎన్జీసీ అధికారులు, కలెక్టర్‌తో మాట్లాడి ఆ మొత్తాన్ని వారు సూచించిన ప్రకారం ఇవ్వడానికి ఈసమావేశం నిర్వహించినట్టు తెలిపారు. అందరి ఆమోదంతో అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామస్తుల అభిప్రాయాలు తీసుకుని అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి

అమలాపురం టౌన్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతిని పురస్కరించుకుని అమలాపురంలోని బీజేపీ పట్టణశాఖ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్‌కుమార్ తదితరులు పూలమాలలువేసి నివాళులర్పించారు. పట్టణశాఖ అధ్యక్షుడు అయ్యల భాస్కరరావు అధ్యక్షతన శనివారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వాజ్‌పేయి సంఘ్ పరివార్ నుంచి ప్రధానమంత్రిగా ఎదిగారని, ఆయన హయాంలో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు అయ్యారన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటసుబ్బరాజు, యిళ్ల సత్యనారాయణ, సంసాని రత్నకుమార్, దేవదాసు నాగార్జున, ప్రసాద్, పావులూరి వెంకట్, భూపతిరాజు సత్యనారాయణవర్మ, పేరాబత్తుల సుబ్బారావు, ఇరుకువర్జుల వెంకట్రావు, బండి శ్రీనివాస్, కొండేటి జయలక్ష్మి పాల్గొన్నారు.

వియ్యూరివారిమెరక సొసైటీ అధ్యక్షుడిగా రామారావు

మలికిపురం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): వియ్యూరివారి మెరక సహకార సంఘ అధ్యక్షుడు వీరా వెంకటరామారావు కొలువు దీరారు. సభ్యులుగా చెంపాటి సుజాత, బర్రే చంద్రరావుతో సీఈవో జగదీష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతుల సేవలో ముందుంటానని అన్నారు. మండల జనసేన అధ్యక్షుడు గుబ్బల ఫణి, తాడి సత్యనారాయణ, పప్పుల రమేష్, అంతర్వేది పుల్లయ్య, ఉంగరాల వెంకటేశ్వరరావు, ఓగూరి రాజా, జాన పార్వతీశం, చెల్లుబోయిన జయబాబు పాల్గొన్నారు.

ఉత్తమ తహశీల్దార్‌గా శ్రీనివాస్

మలికిపురం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఉత్తమ తహశీల్దార్‌గా టి.శ్రీనివాసరావు, ఉత్తమసర్వేయర్‌గా మధుసూదనరావు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, మంత్రి వాసంశెట్టి సుభాష్ నుంచి అవార్డు అందుకున్నారు. శ్రీనివాసరావును పలువురు అభినందించారు.

రామరాజులంకను అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే

మలికిపురం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రామరాజులంక గ్రామాన్ని అన్ని రంగాల్లోను అభివృద్ధి చేస్తానని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రామరాజులంకలో రూ.20లక్షల ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించే రోడ్డు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. బాడవలో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. పంచాయతీ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన 63 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాబోయేరోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఎంపీపీ ఎంవీ సత్యవాణి, సర్పంచ్ కాకర శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు ఉంగరాల బాలాజీ, బొరుసు ఉమారావు, ముద్దల సూర్యనారాయణ, దేశినీడి తాతాజీ, నాయకులు పాల్గొన్నారు.

ఆర్పీఐని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలి

అమలాపురంటౌన్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): భారత రిపబ్లికన్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సీనియర్ నాయకుడు ఎన్ఎం రుషి పిలుపునిచ్చారు. శనివారం అమలాపురంలో పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్రకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ఎం రుషిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బళ్ల సత్యనారాయణ, గిడ్డి జ్ఞానప్రకాష్, ప్రత్తిపాటి సుధాకరరావు, ఎలిపే సోమరాజు, ప్రధానకార్యదర్శులుగా కట్టా వేణుగోపాలకృష్ణ, దడాల రామకృష్ణ, మాదే బాలసత్యనారాయణ, గెద్దాడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా బడుగు సత్యనారాయణ, మోకా బాలయోగి, కోశాధికారిగా చీకురుమెల్లి చిరంజీవులను ఎన్నుకున్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలందిస్తున్న దుర్గారావు, సర్పంచ్ శ్రీదుర్గాచిన్నా

ఉప్పలగుప్తం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యాపారవేత్త మానే దుర్గారావు గొల్లవిల్లి సర్కారు బడి అభివృద్ధికి, మెరిట్ విద్యార్థులను పోత్సహించడంలో సహకరిస్తున్నారని సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గాచిన్నా అన్నారు. గొల్లవిల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాలలో 2024-25లో 5వతరగతిలో ప్రథమ స్థానం సాధించిన మద్దెల పూర్ణచందుకు రూ.5,000, ద్వితీయ స్థానంలో నిలిచిన దేవరపల్లి ప్రశాంతికి రూ.4,000, తృతీయ స్థానంలో నిలిచిన పేరాబత్తుల విజయలక్ష్మి, దూలం వెంకటనాగ దుర్గామణిరత్ననరేష్‌కు ఒక్కొక్కరికి రూ.3,000 వంతున సర్పంచ్ చేతుల మీదుగా దుర్గారావు అందించారు. పీఎంసీ ఛైర్మన్ పేరాబత్తుల సత్యమంగతాయారు, పంచాయతీ సభ్యుడు మద్దింశెట్టి సీతారామస్వామి, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

నేడు మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం

అంబాజీపేట, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ యార్డులో అంబాజీపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా చిట్టూరి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు ఆదివారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈకార్యక్రమానికి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని ఛైర్మన్ శ్రీనివాస్ తెలిపారు.

శ్రమదానంతో తుప్పలు తొలగింపు

మామిడికుదురు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మామిడికుదురులోని పెరళ్ల కాల్వగట్టుకు వెళ్లే రహదారికి ఇరువైపులా విపరీతంగా తుప్పలు, పొదలు పెరిగిపోవడంతో విషసర్పాలు సంచరిస్తున్నాయి. దీంతో స్థానికులు స్పందించి స్వచ్ఛందంగా శ్రమదానంచేసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, తుప్పలు తొలగించి తమ సమస్యను పరిష్కరించుకున్నారు. కార్యక్రమంలో కొల్లాబత్తుల మున్నా, కోరుకొండ శ్రీనివాస్, ఉండ్రాజవరపు నాగబాబు, యడ్ల వెంకటేశ్వరరావు, తోట ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే అభివృద్ధి

ముమ్మిడివరం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రాజ్యాధికారంతోనే బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ముమ్మిడివరం నియోజకవర్గ రాజ్యాంగ పరిరక్షణ కమిటీ పేర్కొంది. ముమ్మిడివరం జైబుద్ధ పార్కు ఆవరణలో శనివారం బి.శరత్ అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి పెనుమాల సుధీర్ ముఖ్యఅతిథిగాపాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగంపై అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. ఎం.ఆశీర్వాదం, దాసరి సత్యనారాయణ, ఇసుకపట్ల పాపారావు, దుక్కిపాటి సూర్యనారాయణ, జనిపల్లి సత్యనారాయణ, పెట్టా శ్రీనివాస్, తాటిపాక దుర్గబాబు, జేవీవీ సత్యనారాయణ, బడుగు సత్యనారాయణపాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

మలికిపురం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): వివిధ మండలాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న నలుగురికి వసుధ ఫౌండేషన్ అందించిన రూ.24వేలను ఫౌండేషన్ ప్రతినిధి జంపన బుజ్జిరాజు మలికిపురంలో జరిగిన కార్యక్రమంలో శనివారం అందజేశారు. ఫౌండేషన్‌సభ్యులుబోనం రాజు, అటారం మాస్టారు పాల్గొన్నారు.

అలిఅస్గర్‌కు ఘన నివాళి

మామిడికుదురు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఇమామ్ హుస్సేన్ తనయుడు అలీఅస్గర్‌కు ముస్లింలు శనివారం ఘన నివాళులర్పించారు. అర్బయిన్ కార్యక్రమంలో భాగంగా అలిఅస్గర్ ఊయలను నగరం పెదపంజీషా నుంచి మంజిలే కర్బలా వరకు గుండెలు బాదుకుంటూ మాతం నిర్వహిస్తూ ఊరేగింపు జరిపారు. ఆరు నెలల పసి కందు అలీఅస్గను హతమార్చిన సంఘటనను జ్ఞప్తికి తెచ్చుకుని కన్నీటి పర్యంతమయ్యారు. గుర్బేతాజ్‌దారే పురాత్ భక్తబృందం ధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మత ప్రబోధకుడు అబుల్ అసన్‌నఖ్వీ మజ్లిస్ ఆలపించారు. పలువురు భక్తబృందాలు దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ప్రసాదాలు వితరణ చేశాయి. ఆయా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి వృథాను అరికట్టాలి

మామిడికుదురు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఇంటింటికీ పంపిణీ చేసే తాగునీరు వృథాగా పోతుందని, దానిని అరికట్టాలంటూ స్థానికులు కోరుతున్నారు. మామిడికుదురు శివాలయం సమీపంలో తాగునీటిని పంపిణీ చేసే పైపులైనుకు రంధ్రం పడడంతో తాగునీరు వృథాగా పోయి రోడ్డుపై చేరింది. కొన్నిచోట్ల తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ వృథాగా నీరు పోతుందని స్థానికులు ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రంధ్రం పడిన పైపులైన్‌ను సరి చేసి తాగునీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అంతర్వేది ఆలయంలో ప్రముఖుల పూజలు

అంతర్వేది, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆర్టీసీ వైస్‌ఛైర్మన్, కుప్పం ఇన్‌చార్జి మునిరత్నం, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఛైర్మన్ రాజశేఖర్ శనివారం విచేశారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు, స్థానిక నియోజకవర్గ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు మహదాశీర్వచనం అందించారు. ఆలయ సహాయ కమిషనర్ వరప్రసాద్ వారికి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించారు. ఈసందర్భంగా మునిరత్నం మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠాత్మకమైన అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ముప్పర్తి నాని, చాగంటి స్వామి, పోతురాజు కృష్ణ, అడబాల విజయ్, పోతాబత్తుల శ్రీనివాస్, శంకరగుప్తం నాని, శంకరగుప్తం కొండబాబు, నల్లి రాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సీట్లు సాధించిన రీజెన్సీ విద్యార్థులు

యానాం, ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి సెంటాక్ ద్వారా మెడికల్, దంత విద్యార్సుల్లో రీజెన్సీ విద్యార్థులు సీట్లు సాధించారని కళాశాలప్రతినిధులు తెలిపారు. మనో వెంకటేష్, జెస్సీప్రియా, భావ్యకీర్తి, లక్ష్మీఅఖిల ఇందిరాగాంధీ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, కె.భావ్యశ్రీ, ఎస్.జెస్సీకా, డి.దినేష్‌లు వెంకటేశ్వరా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించారు. పుదుచ్చేరి ప్రభుత్వ డెంటల్ కళాశాలలో ఆర్.యజ్ఞముఖి బీడీఎస్ సీటు సాధించింది. విద్యాసంస్థల ప్రతినిధులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

సౌండ్ పొల్యూషన్ చేస్తే చర్యలు

రాజోలు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): సినిమాలు విడుదలయ్యే రోజున ఎవరైనా సైలెన్సర్లు తీసి సౌండ్ పొల్యూషన్ను కలిగించడం, మైనర్లకు మోటారు సైకిళ్లు ఇచ్చి ప్రోత్సహించిన తల్లిదండ్రులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్ హెచ్చరించారు. రాజోలు సర్కిల్ పోలీసుస్టేషన్ కార్యాలయ ఆవరణలో రాజోలు సర్కిల్ పరిధిలో గల ఆయా సినిమాల థియేటర్ల యజమానులు, హీరోల ఫ్యాన్స్ అసోసియేషన్లు, బైక్ మెకానిక్‌లతో శనివారం సమావేశం ఏర్పాటుచేశారు.

యూపీఎఫ్ అధ్యక్షుడిగా నోబెల్‌రాయ్

అమలాపురం టౌన్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): వడ్డిగూడెం మన్నా జూబ్లీ చర్చిలో పాస్టర్ కె.భాస్కరరావు అధ్యక్షతన శనివారం జిల్లా యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి పాస్టర్ యెహోషువా దైవజనుల ఐక్యత కోసం ప్రార్థన చేశారు. జోన్ ఛైర్మన్ రెవ. గొలకోటి సత్యప్రసాద్ వాక్య పరిచర్య చేశారు. జిల్లా అధ్యక్షుడు రెవ కార్ల్‌డేవిడ్ కొమానపల్లి ముఖ్య అతిథిగా హాజరై ఫెలోషిప్ ఐక్యత కోసం సమష్టిగా కృషి చేయాలన్నారు. దేశంలోని నాయకుల, పాలకుల క్షేమాన్ని కోరుతూ ప్రార్థనలు చేశారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బ్రదర్ నోబెల్‌రాయ్, ఉపాధ్యక్షుడిగా రెవ ఆనందరావు, కార్యదర్శిగా రెవ డేనియల్, సంయుక్త కార్యదర్శిగా రెవ శామ్యూల్, కోశాధికారిగా జోసెఫ్, రెవ. ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. డాక్టర్ రఘు-సింధులు దైవజనులందరికీ ఆదరణ పథకం నిమిత్తం బహుమతులు అందజేశారు.

ఎస్ఐ నూకరాజుకు సేవా పురస్కారం



యానాం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): యానాం ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు రాజీవ్‌గాంధీ పోలీస్ ప్రతిభా సేవా పతకాన్ని ముఖ్యమంత్రి ఎన్.రంగాసామి నుంచి అందుకున్నారు. పుదుచ్చేరిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర వ్యాప్తంగా 27మంది పోలీసులకు సీఎం రంగస్వామి సేవా పతకాలను అందించారు.

చేనేత కార్మికుల కష్టాలు తొలగిస్తాం

మంత్రి సుభాష్



అద్దంపల్లి చేనేత సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

చేనేత రంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు జవసత్వాలు తీసుకువచ్చారని తెలిపారు. ప్రభుత్వానికి చేనేత కార్మికులు వెన్ను దన్నుగా నిలిచారని వారి

కె.గంగవరం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకువచ్చి వారి జీవితాల్లో వెలుగులు తీసుకు వస్తామని రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం అద్దంపల్లి గ్రామంలోని చేనేత జౌళిశాఖ అధికారులు, పలు బ్యాంకులు అధికారులు, చేనేత కార్మికుల సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు విన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సమస్యలను ముఖ్య మంత్రి దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ సీఈవో ప్రవీణ్ కుమార్, చేనేత జౌళిశాఖ జిల్లా అధికారి పెద్దిరాజు, అభివృద్ధి అధికారి కె.గంగ రాజు, సహాయ అభివృద్ధి అధికారి ఏ. వెంకటేశ్వరరావు, డీసీసీబీ ద్రాక్షారామ బ్రాంచి మేనేజర్ మాణిక్యాల దేవి, జనసేన మండల అధ్యక్షుడు చిర్రా రాజ్‌కుమార్, కె.గంగవరం సొసైటీ అధ్యక్షుడు నేమాని సత్యనారాయణ, పుడకా ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



అర్తమూరు నుంచి మండపేట వరకు సాగిన రైతు ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల

రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

మండపేట, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఐదింటిని నెరవేర్చామన్నారు. అర్తమూరు గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత గ్రంథాలయ సంస్థ మాజీ ఎన్.వీర్రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రైతు సంబరాల సభలో ఎమ్మెల్యే హాజరయ్యారు. తొలుత రైతులతో కలిసి ఎమ్మెల్యే వేగుళ్ల ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి ధాన్యం, పాలతో అభిషేకం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అర్తమూరు నుంచి రైతులు, ట్రాక్టర్‌లతో ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ అర్తమూరు, మండపేట, రామచంద్రపురం కెనాల్ రోడ్డు మీదుగా వీరభద్రపురం నుంచి మండపేటకు చేరుకుంది. మండపేట పెద్ద కాల్వ వంతెన వద్ద నుంచి పట్టణంలో ర్యాలీ సాగింది. మండపేటలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రంలో ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధిపథంలో దూసుకుపోతోందన్నారు. నియోజకవర్గంలో 18 వేల మంది రైతుల కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మండపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీప్రకాష్, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు రెడ్డి ప్రసాద్, ఎంఎంసీ ఛైర్మన్ సీహెచ్ రామకృష్ణ, అర్తమూరు గ్రామ ఉపసర్పంచ్ కర్రి సత్యనారాయణరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు కర్రి తాతారావు, మాజీ అధ్యక్షుడు యరగతపు బాబ్జి, పిల్లా తాతీలు, మాజీ ఎంపీపీ నెక్కంటి శ్రీరాంజీ, సహకార సంఘాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, మూడు మండలాల టీడీపీ అధ్యక్షులు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన రైతులు, కూటమి నేతలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు

రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడలో కలపాలి

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని కోరుతూ అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. శనివారం స్థానిక చెలికాని రామారావు స్మారక కమిటీ సమావేశంలో న్యాయవాది, వైసీపీ నాయకుడు మాగాపు అమ్మిరాజు ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో చేర్చే వరకు దశలవారీ పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. సోమవారం నుంచి సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. సమావేశంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీధర్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆర్.డి.ఖాన్, సీపీఐ నాయకులు పి.రాము, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వి.భీమశంకరం, అంబటి కృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వుండవిల్లి గోపాలరావు, న్యాయవాదులు గాలింకి చిట్టిబాబు, ఏజీపీ లకాని పద్మకమలకుమారి, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దాల బాపూజీ, టీడీపీ నాయకులు అక్కల రిష్వంత్‌రాయ్, నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబూరావు, పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న సేవలు మరువలేనివి



గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలు మరువలేనివని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శనివారం లచ్చన్న జయంతిని పురస్కరించుకుని వాడపాలెంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, మిద్దే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. కొత్తపేట ఆర్ఎస్ బీసీ కన్వెన్షన్ హాలు వద్ద లచ్చన్న జయంతిని నిర్వహించారు.

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం ర్యాలిలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని శనివారం నిర్వహించారు. లచ్చన్న చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబుగౌడ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గుడేలా నాగేంద్రగౌడ్ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. వద్దిపర్రు, ఉచ్చిలి, వెలిచేరు, రాజవరం, పేరవరం, బొబ్బర్లంక గ్రామాల్లో లచ్చన్న జయంతిని జరిపారు.



యండగండిలో ఆర్టీసీ బస్సుకు చంద్రబాబు చిత్రపటం ఉంచి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల హర్షం

కె.గంగవరం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయడంపై మహిళలు హర్షం తెలుపుతున్నారు. శని వారం యండగండి గ్రామంలో కోనసీమ జిల్లా రైస్‌మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చుండ్రు వివిఎస్ఎస్ చౌదరి ఆధ్వర్యంలో ఎంపీటీసీ కడలి సత్యసూర్యకుమారి ఆధ్వర్యంలో మహిళలు కోరుమిల్లి నుంచి కాకినాడ వెళు తున్న బస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి అలంకరించారు. పాలతో అభిషేకాలు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సూర్యకుమారి మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయా ణం అమలు చేయడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు పట్నాల సత్యనారాయణ, కడలి రమణ, వాసంశెట్టి లక్ష్మి, గుడాల లక్ష్మి, రాయుడు పద్మ, గంటి సీత, టేకి మాచరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం

అంతర్వేది ఆలయానికి పోటెత్తిన భక్తులు

అంతర్వేది, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. నిత్యాభిషేకం, సుదర్శన హోమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల రద్దీతో ఆలయం కిటకిటలాడింది. భక్తజనం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు

ముకుందా ముకుందా కృష్ణం..

రాయవరం, ద్రాక్షారామ, ఆలమూరు, కె.గంగవరం తదితర మండలాల్లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆయా మండలాల్లోని వైష్ణవ ఆలయాలు కిటకిటలాడాయి. ఆయా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం సమయంలో ఉట్టికొట్టే కార్యక్రమాలు పలు ఆలయాల్లో ఘనంగా జరగ్గా భక్తులు పోటెత్తారు.



రాయవరం మండలం వెదురుపాక గీతా మందిరంలో ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడు

రాయవరం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): వెదురుపాక గీతా మందిరంలో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా జరిపారు. ఆధ్యాత్మికవేత్త సత్తి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సత్తి వెంకట రామారెడ్డి, నాగవీణాదేవి దంపతులు పీటలపై కూర్చుని పూజలు, హోమం జరిపారు. మహిళలు, భక్తులు నగర సంకీర్తన నిర్వహించి స్వామివారికి పల్లకీసేవ, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణలు, ఏకాహ భజనలు నిర్వ



రామచంద్రపురంలోని వైఎస్ఆర్ నగర్‌లో గోపికలు, చిన్నికృష్ణుడి వేషధారణలో విద్యార్థులు, చిన్నారులు

హించారు. శ్రీకృష్ణుడు విగ్రహాన్ని ఉయ్యాలసేవ నిర్వహించడంతో పాటు గీతా మందిరంలో కృష్ణ మాలధారులు ప్రత్యేక పూజలు జరిపి, కృష్ణుడు ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచి గ్రామోత్సవం జరిపారు. చిన్నారులు పలువురు గోపికలు, శ్రీకృష్ణుడు వేషధారణలో ఇచ్చిన ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో అంగర జనార్ధనాచార్యులు, పడాల శివమణికంఠరెడ్డి, భక్తులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా ప్రాంతాల్లో శ్రీకృష్ణుడికి పల్లకీసేవ జరిపి, పూజలు, హారతులు, ఉట్టికొట్టే వేడుకలు ఆకట్టుకున్నాయి. రాయవరంలో వాసుదేవా యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ నౌడు వెంకటరమణ, పలువురు గ్రామస్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

ద్రాక్షారామ, (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. భీమక్రోసుపాలెంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం, ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. అనంతరం స్వామివారికి అర్చకులు డింగిరి రామాచార్యులు, ఆలయ ఈవో వి.శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు. ఓదూరులో గోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరగ్గా భక్తులు పోటెత్తారు.

పట్టణంలో: రామచంద్రపురం పట్టణంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. మోడరన్ విద్యా సంస్థల్లో విద్యార్థినీ, విద్యార్థులు గోపికలు, చిన్నికృష్ణుడి వేషధారణలో అలరించారు. వైఎస్ఆర్ నగర్‌లో జన్మాష్టమి వేడుకల్లో విద్యార్థులు, చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. ఆయా ఆలయాల్లో ఉట్టికొట్టే కార్యక్రమాలను ఘనంగా జరిపారు.

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వైష్ణవ ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలా డాయి. ఉదయం నుంచే ఆయా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలమూరులోని కృష్ణాలయంలో ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆలమూరు యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయంలోని కృష్ణాష్టమి పూజల్లో భక్తులు పోటెత్తారు. ఆలమూరు జనార్దనస్వామి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. సంధిపూడి, పెదపళ్ల, పినపళ్ల, చింతలూరు, జొన్నాడ, మూలస్థానం, చొప్పెల్ల, చెముడులంక, మడికి, నవాబుపేట, నర్సిపూడి, గుమ్మిలేరు, మోదుకూరు, పెనికేరు గ్రామాల్లోని వైష్ణవ ఆలయాల్లో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద చిన్నారులు గోపిక, చిన్నికృష్ణుడి వేషధారణలో సందడి చేశారు. ఆయా ఆలయాల వద్ద ఉట్టికొట్టే కార్యక్రమాలు జరగ్గా భక్తులు పోటెత్తారు.

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. సత్యవాడ శివానంద ఆశ్రమంలో నూతన సుధామయ శ్రీకృష్ణస్వామి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అనంతరం కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గీతా పారాయణ చేశారు. పామర్రులో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పోటెత్తారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): ర్యాలి అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణ పోటీలు ఆకట్టుకున్నాయి. తొలుత చిన్నారులు కృష్ణ సంకీర్తన చేసుకుంటూ ఉట్టిని ఊరేగించారు. అనంతరం వేషధారణ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు.

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని విష్ణాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరిపారు. ఆలయాల్లో కృష్ణుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సాయంత్రం జరిగిన ఉట్టికొట్టే వేడుకల్లో భక్తులు పోటెత్తారు.

కపిలేశ్వరపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అంగర, కపిలేశ్వరపురం, టేకి, కోరుమిల్లి, వాకతిప్ప, కేదార్లంక తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరిపారు. ఆయా గ్రామాల్లో ఉట్టికొట్టే కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు.

కేదార్లంకలో కృష్ణాష్టమి వేడుకలు: మండలంలోని కేదార్లంక గ్రామంలో సాదా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కృష్ణుని ఉట్టికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, మహిళలు, యువత కేరింతలతో కోలాటం నిర్వహించారు. అనంతరం సత్యానందం, పలువురు బీజేపీ నాయకులు, గ్రామపెద్దలు ఉట్టికొట్టే కార్యక్రమం ప్రారంభించారు.



కె.గంగవరం మండలం సత్యవాడలో భక్తుల పూజలు



ఆలమూరు కృష్ణాలయంలో స్వామివారు

ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. లక్ష్మీనారాయణకు సత్యానందం, బీజేపీ నాయకులు, గ్రామపెద్దలు సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బౌద్ధ ప్రముఖ టీఆర్ఎస్ ఆంజనేయులు, బీజేపీ యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి పాలూరి జయప్రకాష్ నారాయణ, బీజేపీ నాయకులు కోటిపల్లి వెంకట సుబ్రహ్మణ్యం, దామోదర్, భమిడిపాటి లక్ష్మీనారాయణ, ఎస్.చిన్నసుబ్బారాయుడు, గ్రామపెద్దలు తదితరులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

కొత్తపేట, (ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి వేడుకలను ఆయా గ్రామాల్లో ఘనంగా జరిపారు. కొత్తపేటలోని భాష్యం స్కూల్ ఆవరణలో విద్యార్థినీ, విద్యార్థులు చిన్నికృష్ణుడు, రాధిక వేషధారణలతో సందడి చేశారు. కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపాల్ జె.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వై.మణికంఠ, ఎస్.రమాజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రావులపాలెం, (ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని ఆయా ఆలయాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరిపారు. రావులపాలెంలోని భద్రమహంకాళి నగర్‌లో కొత్తపల్లి సత్యవేణి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు.



రావులపాలెంలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న దృశ్యం



సంధిపూడి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రవచనాలు చేస్తున్న నరసింహశాస్త్రి

వ్యక్తిత్వ వికాసానికి భగవద్గీత దిక్సూచి

వెంకట నరసింహశాస్త్రి

ఆలమూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): భగవద్గీత భారతీయులకే గాక అంతర్జాతీయంగా అనేక సంస్థలు వ్యక్తిత్వ వికాసానికి అద్భుత గ్రంథంగా గుర్తించారని ప్రవచనకర్త బ్రహ్మశ్రీ గొట్టుముక్కల వెంకట నరసింహశాస్త్రి అన్నారు. ఆలమూరు మండలం సంధిపూడి రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా కవి కృష్ణశ్రీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రవచనాలు చేశారు. ఆలయంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులు పలు వేషదారణలో అలరించారు. ప్రధానార్చకుడు అంగర గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

'కౌలు రైతులకు మొండిచేయి చూపారు'

ద్రాక్షారామ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ పథకంలో కౌలు రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపిందని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నియోజక వర్గంలో 80 శాతం పైబడి ఉన్న కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు కాలేదన్నారు. గత ప్రభుత్వం హయాంలో మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా కౌలుదారులకు అన్యాయం జరిగిందన్నారు. సమావేశంలో వెంటపల్లి భీమశంకరం, ఐఎఫ్‌టీయు నాయకులు చింతా రాజారెడ్డి, కె.చిన్నారావు, టి.లక్ష్మణ్ పాల్గొన్నారు.

కిటకిటలాడిన ఆర్టీసీ కాంప్లెక్స్

రావులపాలెం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మహిళలకు ఉచిత బస్సు ప్రవేశపెట్టడంతో రద్దీ నెలకొంది. రావులపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శనివారం కాకినాడ, ఏలూరు, భీమవరం వెళ్లే పల్లెవెలుగు ఉచిత బస్సుల వద్ద మహిళలు బారులుతీరారు.



విజయదుర్గా అమ్మవారికి టీటీడీ ప్రధానార్చకుడు పూజలు

రాయవరం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): వెదురుపాక విజయదుర్గా పీఠాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ప్రధానార్చకుడు వేణుగోపాల దీక్షితులు శనివారం సందర్శించారు. విజయదుర్గా పీఠం 53వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయన అమ్మవారికి అర్చనలు, హారతులు నిర్వహించి చీర సమర్పించారు. పీఠాధిపతి గాడ్ ఆశీస్సులు అందుకున్న అనంతరం తిరుమల నుంచి తీసుకువచ్చిన స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాన్ని అందించి గాడ్‌కు వేద ఆశీర్వచనం అందజేశారు. పీఠం ప్రతినిధులు వేణుగోపాల దీక్షితులను సత్కరించారు.

వైభవంగా సీతారాముల కల్యాణం: విజయదుర్గా పీఠం వార్షికోత్సవాన్ని పురస్కరించుని పంచరాత్ర ఆగమం ప్రకారం సీతారాముల కల్యాణం నిర్వహించారు. తొలుత గాడ్ కుమార్తె సత్యవెంకట కామేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పీఠం వేదపండితుడు చిమలకొండ వీరావధాని, చక్రవర్తుల మాధవాచార్యులు శ్రీ సీతారాముల దివ్య కల్యాణం జరిపి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్యాణాన్ని టీటీడీ ప్రధానార్చకుడు వేణుగోపాల దీక్షితులు తిలకించి సీతారాముల కల్యాణం విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన ఆధ్యాత్మిక గురువు కోట సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శక్తిమాల, మణిద్వీప వర్ణన శ్లోకాల పారాయణం, సువాసినిల పూజ నిర్వహించి అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు, మహానివేదన జరిపి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, విజయదుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్య వెంకటకామేశ్వరి, బలిజేపల్లి రమ, పెదపాటి సత్యకనకదుర్గ, పీఆర్వో బాబీ, బుజ్జి, అన్నవరం దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యుడు కందర్ప హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.



విజయదుర్గా అమ్మవారికి పూజలు చేస్తున్న టీటీడీ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు



రావులపాలెంలో ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన వేంకటేశ్వరస్వామి

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రావులపాలెం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రావులపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా శనివారం స్వామివారికి సుప్రభాత సేవ, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా

కపిలేశ్వరపురం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ(పీఏసీఎస్) అభివృద్ధికి కృషి చేస్తానని సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ వల్లూరి అప్పలరాజు తెలిపారు. ఇటీవల ఛైర్మన్‌గా ఆయనతో పాటు డైరెక్టర్‌లుగా కె.శ్రీనివాస్, బీర సూర్యారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా శనివారం సొసైటీలో ఛైర్మన్ అప్పలరాజు విలేకరులతో మాట్లాడారు. తాను పదవి చేపట్టిన నెల రోజుల్లోనే సుమారు 40 లక్షల వరకూ రైతులకు కొత్తరుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన అనుభవంతో రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో జి.సతీష్, సీనియర్ అసిస్టెంట్ ఎల్‌వీఎస్ఎన్ చౌదరి, సిబ్బంది కె.సురేష్ పాల్గొన్నారు.

వి.జవహర్ చేసిన సేవలు అభినందనీయం

కపిలేశ్వరపురం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నల్లూరు పీఏసీఎస్‌కు, కోఆపరేటివ్ సొసైటీస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ వి.జవహర్ అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలన్నారు. శనివారం మండలంలోని నల్లూరు సహకార సొసైటీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సొసైటీ సీఈవో జి.సతీష్, సిబ్బంది ఎల్‌వీఎస్ఎన్ చౌదరి, కె.సురేష్ మాట్లాడారు. ఆయన సేవలకు గుర్తింపుగా అమలాపురంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్, మంత్రి సుభాష్ నుంచి ఆయన ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడమేనని అన్నారు. ప్రస్తుతం టీఏసీఎస్ ప్రశాంత వాతావరణంలో ముందుకు సాగుతుందంటే జవహర్ సహకారం వల్లనేనని కొనియాడారు. ఆయనకు అవార్డు లభించడంపై అభినందనలు తెలిపారు.

అర్తమూరులో ఉచిత వైద్య శిబిరం

మండపేట, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మండపేట మండలం అర్తమూరు ఎస్‌బీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని యోగా గురువు వెలగల ఫణికృష్ణారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. ట్రస్టు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ట్రస్టీ సత్తి బుల్లిస్వామిరెడ్డి ట్రస్టు ద్వారా ఉచిత కుట్టుశిక్షణతోపాటు వైద్య శిబిరాలను నిర్వహించటంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయటం అభినందనీయమన్నారు. రాజమహేంద్రవరం అల్లు రామలింగయ్య హోమియో కళాశాల వైద్యులు తమ సేవలను రోగులకు అందజేశారు. ఈ శిబిరంలో 180 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా హోమియో మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులతోపాటు, హోమియో వైద్యులు పాల్గొన్నారు.

కోటిపల్లిలో వాజ్‌పేయ్ వర్ధంతి

కె.గంగవరం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటిపల్లి గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్ధంతిని నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి చంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ అనకాపల్లి ఇన్‌చార్జ్ కర్రి చిట్టిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాజ్‌పేయ్ విగ్రహానికి వారు నివాళులర్పించారు. దేశానికి వాజ్‌పేయ్ చేసిన సేవలను వక్తలు గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుర్రాల సత్యనారాయణ, అవసరాల రమణమూర్తి, అకేటి శ్రీకృష్ణ, కవులూరి వెంకటకృష్ణ, సలాది శేఖర్, ఏ.నారాయణమూర్తి, టీడీపీ నాయుడు గొడవర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.